# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమలలో జరుగుతున్న ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు శనివారం సాయంత్రం పరిశీలించారు. టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులతో కలిసి చైర్మన్ ముందుగా స్థానిక బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఎస్‌డి టోకెన్ జారీ కౌంటర్లను పరిశీలించారు. అనంతరం ఔటర్‌రింగ్ రోడ్డు, కృష్ణతేజ రెస్ట్ హౌస్‌లోని క్యూ లైన్లు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం అన్నమయ్య భవన్‌లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ, జిల్లా, పోలీసు అధికారులతో



సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైకుంఠ ద్వార దర్శనం కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈఓలు ఎం.గౌతమి, వి.వీర బ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 5 జనవరి 2025 | పేజీలు 14


# పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

## కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుండి అందిన మార్గదర్శకాల మేరకు మొదటి దశలో దీర్ఘకాలిక రోగంతో బాధపడుతున్న వారికి, మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను వచ్చే సోమవారం నుండి పక్కాగాచేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పిడి వెలుగు, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా పరిషత్ సిఈఓ, చిత్తూరు, నెల్లూరు, డిప్యూటీ సీఈఓ, డిపిఓ, జిల్లా గ్రామవార్డుసచివాలయ అధికారి, డిఎల్‌డిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వెరిఫికేషన్ టీం లోని సభ్యులు అందులోని స్పెషలిస్ట్ డాక్టర్లు, డిజిటల్ అసిస్టెంట్లుతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దీర్ఘకాలిక రోగంతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అనర్హులు కూడా సామాజిక భద్రత పెన్షన్లను పొందుతున్నారని ఫిర్యాదుల నేపథ్యంలో వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్ట డానికి మార్గదర్శకాలు విడుదల చేసిందని అందులో మొదటిదశలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, అలాగే దీర్ఘకాలిక రోగంతో మంచానికే, వీల్ చైర్‌కి పరిమితమైన రూ.15వేల పెన్షన్ పొందు తున్న పేషంట్ల గృహ సందర్శన వెరిఫికేషన్ బృందం వచ్చే సోమవారం నుండి పక్కాగా చేయాలని అధి కారులను ఆదేశించారు. ఈ వెరిఫికేషన్ బృందంలో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లకు, సంబంధిత పిహెచ్సి డాక్టర్, డిజిటల్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది ఉంటారన్నారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. సదరు పెన్షన్ లబ్ధిదారుల గృహసందర్శన చేసి, వారి ఆరోగ్య వివరాలను అధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ నెలాఖరులోపు జిల్లాలోని సదరు మంచా నికి పరిమితమైన 1199 మంది దీర్ఘ కాలిక రోగాల పేషంట్లకు సంబంధించిన పెన్షన్ల రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు. కొత్తగా బోగస్ సదరం సర్టిఫికెట్లు ఇచ్చినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చ రించారు. వెరిఫికేషన్ బృందాలకు శనివారం సాయ ంత్రం శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో పథక సంచాలకులు వెలుగు శోభన్ బాబు, డిప్యూటీ సీఈఓ జుబేదా జిల్లా పరిషత్, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి రుయాఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణలు పూర్తయితే... అతి త్వరలోనే

# జమిలి ఎన్నికలు




Analysis by
**Dr.k v Ramana**
M.com D.LL Ph.D.,
Exim and Poll strategist
Anantapuram of AP,
Jagityal of Telangana

**తిరుపతి, మేజర్‌న్యూస్:** 'వన్ నేషన్.. వన్ఎలక్షన్' జమిలి ఎన్నికలుఅతిత్వరలో రాబోతున్నాయి. 2027లోనే జమిలి ఎన్నికలు రావొచ్చనే సంకేతాలు కేంద్రం నుంచి వస్తున్నాయి. దీనికి కారణం లేక పోలేదు. వన్ నేషన్. వన్ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జాయింట్ పార్లమెంటరీకి ఈ బిల్లు పంపింది. అంతేనా.. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని కేంద్రం సిద్ధమైంది. ఇక్కడే ఓ బిగ్ ట్విస్ట్ ఉంది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు అమల్లోకి రావాలంటే.. అంతకంటే ముందే ఆరు అంశాలపై రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉంది. ఈ బిల్లు ఆమోదం సమయంలోనే ఆ ఆరు అంశాలకు సంబంధించి రాజ్యాంగ సవరణలకు పార్లమెంట్ ఓకేచెప్పాల్సి ఉంటుంది. అవేంటో చూద్దాం..

**రాజ్యాంగ సవరణలు చేయాల్సిన అంశాలు...** లోక్‌సభ, రాజ్యసభ కాలపరిమితికి సంబంధించిన ఆర్టికల్ 83 సవరణ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల గడువును నిర్దేశించే ఆర్టికల్ 172(1)ని సవరించడం. ఎమర్జెన్సీ లాంటి పరిస్థితుల సమయంలో సభకాల పరిమితిని ఏడాదికి మించకుండా పార్లమెంటు చట్టం ద్వారా వీలుకల్పించే ఆర్టికల్ 83(2)ని సవరణ చేయడం. లోక్‌సభను

మిగతా 2లో

# మాజీ ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల కడుపు కొల్చారు

## తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థుల కడుపు నింపుతున్నారు

## బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి షణ్ముగం

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కళా



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ఇన్‌చార్జ్ షణ్ముగం

శాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామని చెప్పి తీరా కళాశాల విద్యార్థులకు కడుపు కొల్చారని బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ పి.షణ్ముగం పేర్కొన్నారు. అయితే తమ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజ నాన్ని అందించి వారి కడుపు నింపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో లాంచనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. షణ్ముగం మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నిరంగాలను నిర్వీర్యం చేసి అతలాకుతలమైన పాలను కొనసాగించారని, ఆ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు పడిన కష్టాలు వర్ణించలేమన్నారు. రాష్ట్రం వారి పాలనలో దుర్భిక్షాన్ని అనుభవించిందని అలాంటి తరుణంలో రాష్ట్ర ప్రజలు గత ప్రభుత్వాన్ని తరిమికొట్టి రామరాజ్యాన్ని తలపించే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి అధికారాన్ని అందించారన్నారు. దేశ చరిత్రలో మంచి పేరు ప్రఖ్యాతులు కాంచిన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన కేవలం ఆరు నెలల్లోనే రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టి రాష్ట్రాన్ని అన్ని

మిగతా 2లో

# బీసీ విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించండి

## తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మంత్రి సవిత ఆదేశం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ బాలిక హాస్టల్ విద్యార్థినులకు అస్వస్థతపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యమందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 27మంది చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ బాలికహాస్టల్ విద్యార్థినులు వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18మంది బీసీ విద్యార్థినులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో మంత్రి సవిత ఫోన్‌లో మాట్లాడారు. అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థినులంతా క్షేమంగా ఉన్నారని మంత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్ వివరించారు. హాస్టల్‌లో వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటి కప్పుడు సమాచారమందించాలని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్‌ను మంత్రి సవిత ఆదేశించారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మెట్టా రాధాకృష్ణా రెడ్డి



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మెట్టా రాధాకృష్ణారెడ్డిని పార్టీ అధిష్ఠానం నియమించింది. గూడూరు మండలంలో అత్యధిక మెజార్టీ తీసుకుచ్చేందుకు కృషి చేసారు. ఆయన పార్టీకి చేసిన కృషిని గుర్తించి పార్టీ అధిష్ఠానం జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించింది. ఆయన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకుల సహకారంతో నా వంతు కృషి చేస్తానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు పార్టీ అధినేత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సమన్వయకర్త పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ చిన్నారులకు ఈసీసీఈ కార్యక్రమం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు అర్బన్ పరిధిలోని సీతమ్మ బడి ఆవరణంలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాలలో శనివారం ఇసిసిఇ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గూడూరు సిడిపిఓ మెహబూబి మాట్లా డుతూ పిల్లలకు సంఖ్యాజ్ఞానం సృజనాత్మవేత అంశాల కార్యక్రమాలను పిల్లలచేత ప్రదర్శింప జేయాలన్నారు. అంకెలతో ఆటలు, అధ్యయనం వేయాలి చెప్పించటం, మార్కెట్‌లకు వెళ్ళి కూరగాయలు కొంటున్నట్లు, అమ్ముతున్నట్లు రోల్ ప్లే చేయించడం చేయించాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు తల్లిదండ్రులను పిలిచే స్థానిక కథలు,ఆట పాట చెప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింగరావు పేటసెక్టార్ సూపర్‌వైజర్ హైమవతి, అంగన్వాడీ కార్యకర్తలు బివి రమణమ్మ, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

**తిప్పవరప్పాడులో...** మండలంలోని తిప్పవరప్పాడు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలోనూ ఇసిసిఇ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చెంచులక్ష్మి, సర్పంచ్ రోహిణి, అంగన్‌వాడి కార్యకర్తలు మంగమ్మ, దిల్‌షాద్, సహాయకులు శిరీష పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఝాన్వీ కపూర్



**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకి ఝాన్వి కపూర్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో తన ప్రియుడు శిఖర్ పహరియతో కలసి కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టువస్త్రంతో సత్కరించారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని భవిత కేంద్రంలో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారులు కేశవరెడ్డి, తిరుమ లమ్మ లూయిస్ బ్రెయిలీ గొప్పతనం గురించి తెలియజేశారు. అలాగే పిల్లలకు విలువైన సలహాలు అందించారు. బ్రెయిలి సేవలు గురించి పిల్లలుకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరినాథ్, శంకర్ భవిత సిబ్బంది రామ మోహన్, నరేష్, రోజా, ఎంఐఎస్ వసంత మేడం, మునస్వామి పాల్గొనడం జరిగింది.

## కరుణాకర్ రెడ్డికి మేయర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, తిరుపతి మాజీ శాసనసభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి వారి స్వగృహంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష శనివారం ఉదయం కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్‌తో పాటు తులసి యాదవ్, సురేష్ యాదవ్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సతీమణిని కలసిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణిని మాజి ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు దంపతులు కలిశారు. శనివారం ఉదయం సంధ్యారాణి నివాసమందు కలిసిన వెలగపల్లి దంపతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనవెంట ఈ కార్యక్రమంలో తాళంకి రమణయ్య, నరసప్ప, వినీష్ యాదవ్, తూపిలి లక్ష్మి, వంకా రమణయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణలు పూర్తయితే అతి త్వరలోనే జమిలి ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేసే.. రాష్ట్రపతికి అధికారాలిచ్చే ఆర్టికల్ 85 (2)(బి)ని సవరణ చేయాలి. రాష్ట్ర అసెంబ్లీల రద్దు అధికారం గవర్నర్‌కు ఉండే ఆర్టికల్ 174 (2) (బి)కి సవరణ చేయాలి. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించే ఆర్టికల్ 356కి సవరణ చేయాలి. ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324ను సవరించాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1957, 1962, 1967లో జరిగినవి జమిలి ఎన్నికలే. దేశం మొత్తం ఒకేసారి జరిగాయి. ఆ తర్వాత నుంచి పరిస్థితులు మారిపోయాయి. 1980లోనే జమిలి ఎన్నికల అంశం తెరపైకి వచ్చింది. ఆ తర్వాత 1999లో లా కమిషన్ సైతం జమిలికి జై కొట్టింది. అయినా అమలు సాధ్యం కాలేదు. ఆ తర్వాత మోదీ ప్రధాని అయినప్పటి నుంచి బీజేపీ దీనిని లేవనెత్తుతోంది, 2014 బీజేపీ మేనిఫెస్టోలో జమిలి హామీ ఉంది. ఇప్పుడు ఆ దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందింది. దేశంలోని 14 రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం పొందాల్సి ఉంది. ప్రస్తుతం దేశంలో చాలా రాష్ట్రాల్లో బీజేపీనే అధికారంలో ఉన్నది. సో.. దీనికి పెద్దగా సమస్య ఉండదు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దూకుడు చూస్తుంటే.. 2027లోనే జమిలి ఎన్నికలు పెట్టేసే అవకాశం కూడా లేకపోలేదు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల కడుపు కాల్చారు

(మొదటిపేజీ తరువాయి)

రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకు వెళ్తున్నారన్నారు. అందులో భాగంగానే పెన్షన్ల పెంచడం, రైతులకు మద్దతు ధర, రాష్ట్రానికి కొత్త కంపెనీలను ఆహ్వానించడం తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం తోపాటు విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం తోపాటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సైతం భోజనాన్ని ఉచితంగా అందించి ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం అరాచకాన్ని హద్దుగా రాష్ట్రాన్ని నాశనం చేయడమే ధ్యేయంగా పెట్టుకొని ఆ రాచక పాలన చేపట్టారే గాని ఎలాంటి అభివృద్ధికి రాష్ట్రాన్ని నోచుకోనీయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం రానున్న నాలుగేళ్లలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందడం తథ్యమని అది కేవలం తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని పేర్కొన్నారు.

## అనవసర రాద్ధాంతంతో విద్యాసంస్థ పరువు తీయొద్దు : వీసీ

### చెత్త అమ్మకంపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవి కమిటీ సభ్యులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం నందు గత రెండు రోజులుగా కొంతమంది ఆరోపిస్తున్నట్టు పత్రికలలో వస్తున్న కథనాలు నిరాధారమైనవి అనీ వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు అన్నారు. శనివారం విసి చాంబర్లో జరిగిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో ఉపకులపతి స్క్రాప్ కమిటీతో కలిసి మాట్లాడుతూ కాన్ఫరెన్స్ హాల్స్ బిల్డింగ్, నత్తపెంపక షెడ్లలో 10 సంవత్సరాలుగా నిల్వ ఉన్న పనికిరాని ఇనుము సామాన్లు, విరిగిన చెక్కలు, ప్లాస్టిక్, ఉపయోగం లేని పేపర్లు తదితర స్క్రాప్ (చెత్త) నూ టీటీడీ, తిరుపతి మున్సిపాలిటీ అనుచరిస్తున్న విధానంలో టెండర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 12 సంస్థలకు ఆహ్వానం పంపగా ఇందులో ఐదు సంస్థలు కొటేషన్స్ పంపడం జరిగిందని తెలిపారు. ఆటెండర్లను ఉపకులపతి అధ్యక్షుడిగా, రిజిస్ట్రార్ కన్వీనర్‌గా ఐదు కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో మొత్తం 19మందితో నియమించిన "కండామినేషన్ కమిటీ" ముందు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అందులో మొత్తం చెత్తను బాలాజీ ట్రేడర్స్ ఎనిమిది లక్షల పదివేలకు అధిక మొత్తానికి వేయగా, కమిటీ కొయ్య సామగ్రిని పక్కన ఉంచి ఇనుము ప్లాస్టిక్, పేపర్లను మాత్రమే కేజీల వంతున విక్రయించాలని తిరిగి నిర్ణయించి లారీలకు వేరువేరు ఐటెంల వారీగా ఎక్కించి వాటి బరువును కమిటీ సభ్యుల సమక్షంలో వెయింగ్ బ్రిడ్జి దగ్గర బరువు తూచి నిర్ధారించి, రికార్డ్ చేయడం జరిగిందన్నారు . ఆ రకంగా దాదాపు 17 లారీలకు తరలించడం జరిగిందనీ, వాటి విలువ అక్షరాల రూ.12, 47,233లు అని కమిటీ నిర్ధారించిందన్నారు. తద్వారా టెండర్లలో కనపరిచిన దానికన్నా అదనంగా నాలుగు లక్షల పైన ఆదాయం సమకూరిందన్నారు. ఇది కాకుండా ఇంకను ఆ చెత్త మిగిలి ఉందని, దీనితోపాటు కలప వస్తువులు పక్కన ఉంచి వీటిని వేరుగా టెండర్లు పిలవాలని కండమినేషన్ కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నామని తెలిపారు. దీనిపైన కొంతమంది వ్యక్తులు అనవసరమైనటువంటి రాద్ధాంతం చేస్తున్నారని, వర్సిటీ పరువు తీయొద్దని ఆచార్య అప్పారావు అన్నారు. ఎవరికైనా అనుమానం వస్తే ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు, యూనివర్సిటీ ఇంజనీర్ తాండవ కృష్ణ, వర్సిటీ ప్రిన్సిపల్స్ రామకృష్ణారెడ్డి, సుధారాణి, శ్రీనివాస్ రెడ్డి, ఓవీ రెడ్డి, ఆచార్యులు చంద్రశేఖరయ్య, గౌరీ శంకర్ రెడ్డి ధర్మారెడ్డి అంజన్‌బాబు నారాయణ, పత్తిపాటి వివేక్ పాల్గొన్నారు.

## ఇకపై క్యారియర్లో భోజనం తీసుకొచ్చే పని ఉండదు : డీవైఈఓ



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఇకపై ఇంటర్ విద్యార్థులకు క్యారియర్లో భోజనం తీసుకొచ్చే పని ఉండదని పుత్తూరు డివిజన్ డివైఈవో ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘు, టిడిపి పట్టణ అధ్యక్షులు జీవరత్నాయుడు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమం జీవరత్నాయుడు మాట్లాడుతూ హైస్కూల్ తరహాలో ఇంటర్ విద్యార్థులు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కళాశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్న ఉద్దేశం ఇందులో భాగమే అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఒక వరం అన్నారు. ప్రస్తుతం ఇంటర్ కళాశాల సమీపంలోనే హై స్కూల్కు ఈ పథకాన్ని అనుసధానం చేశారన్నారు. ఇక్కడ సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఇంటర్ విద్యార్థులకు వడ్డిస్తారన్నారు. దీంతో పాటు విద్యార్థులకు రాగిజావా అందించడానికి కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశా రు. అయితే ఇంటర్ విద్యార్థుల హాజరును బట్టి మధ్యాహ్నం భోజనం తయారవుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులు కళాశాలకు హాజరుకు సంబంధించి ప్రత్యేక యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రఘు మాట్లాడుతూ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం మళ్లీ పునరుద్ధరించడం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరిగే అవకాశం ఉందన్నారు.అలాగే అకాడమిక్ ప్రారంభంలో విద్యార్థులు అడ్మిట్ కూడా పెరుగుతుందన్నారు. అధ్యాపకులు ఎంఈఓ తిరుమల రాజు, బాలసుబ్రమ ణ్యం, టిడిపి నాయకులు ధనపాల్ మధ్యాహ్నం భోజనాన్ని పలువురు విద్యార్థులకు వడ్డించారు.

# ఘనంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రొంపిచెర్ల ఎంఈఓలు ఇందిరా, శ్రీనివాసులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ లూయిస్‌బ్రెయిలీ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచం బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దృష్టి లోపం ఉన్న వారికి వ్రాయడానికి, చదవడం కోసం లూయిస్ బ్రెయిలీ అనే శాస్త్రవేత్త బ్రెయిలీ లిపిని కనుగొన్నారన్నారు. దీంతో ఎందరో అంధులకు విద్య నేర్చుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని వారు సూచించారు. రొంపిచెర్ల మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో 2024లో పదో తరగతి ఉత్తీర్ణులైన దివ్యాంగుల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ బహుమతులను దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఇర్షాద్, ప్రధాన కార్యదర్శి మహ్మదలీల చేతుల మీదుగా 10వ తరగతి పాసైన విద్యార్థులు అస్లాం, ప్రవీణ్, శశిధర్, తేజశ్రీ, కె.లతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, సహిత విద్యా ఉపాధ్యాయులు ఎన్.అమ్ములు, బి.మానస, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు ఆశ్రున్నిసా, దివ్యాంగుల సంఘం కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రెహమాన్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ప్రతిభావంతుల అభ్యున్నతికి కృషి చేయాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రత్యేక ప్రతిభావంతులలో గల సామర్థ్యాలను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారులు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. శనివారం మిట్టూరు భవిత కేంద్రంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎందరో దివ్యాంగులు ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా లూయిస్ బ్రెయిలీ యొక్క జీవిత చరిత్రను వివరించారు. అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదన్నారు. అనంతరం భవిత కేంద్ర ఐఈఆర్టి ఉపాధ్యాయులు రాజేశ్వరి, మనోహర్ విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక కమ్మకండ్రిగ హైస్కూల్ ప్లస్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు శనివారం మధ్యాహ్న భోజనం అందించారు. ఎంఈఓలు మార్కొండయ్యనాయుడు, జయవేలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలదాత ఆనందనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం పర్యటిస్తున్న సందర్భంగా ఆయన రాకకు ఎదురుచూస్తూ గుడిపల్లి మండలంలో సర్వం సిద్ధంచేసినట్లు మండల అధ్యక్షులు బాబునాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా శనివారం గుడిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బాబునాయుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో తన సొంత నియోజకవర్గానికి ముఖ్యంగా గుడిపల్లి మండలానికి పర్యటనకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలకాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సాధికార సమితి అధ్యక్షులు మునిరాజు, మండల మాజీ అధ్యక్షులు హేమంబర్ గౌడ్, మాజీ జడ్పిటిసి బెట్టప్ప నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కొండూరులో రెవెన్యూ సదస్సు

**వాకాడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యలు పరిష్కారమవుతాయని టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం వాకాడు మండలం కొండూరు సచివాలయంలోని బూడిదల వాగు, నాగులమర్రి బిట్ వన్ బిట్టు గ్రామాలకు సంబంధించి సర్పంచ్ కడూరు రామయ్య అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అందులోనే భాగంగా రైతులకు భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరునియోజకవర్గ రైతు కార్యదర్శి తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి, మండల సర్వేయర్ శకుంతల, విఆర్ఓ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోక్సో కేసులో ముద్దాయి అరెస్ట్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పిల్లలపై లైంగిక నేరాల రక్షణ చట్టం (పోక్సో) కేసులో ముద్దాయిని శనివారం అరెస్టు చేసి కోట కోర్టుకు హాజరు పరిచినట్లు గూడూరు డిఎస్పి వివి.రమణ కుమార్ తెలిపారు. శనివారం చిట్టమూరు పోలీస్‌స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీ మండలంలోని ఈశ్వరవాక గిరిజన కాలనీలో 3సంవత్సరాల బాలికపై అదే గ్రామానికి చెందిన 50 సంవత్సరాల వయసున్న పెనిమిటి శీనయ్య లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక పెద్దమ్మ బండి శైల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి,శుక్రవారం అదుపులోకి తీసుకుని శనివారం అరెస్ట్ చేసి శనివారం కోట కోర్టుకు హాజరు పరిచినట్లు డిఎస్పి తెలిపారు.



**చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: డిఎస్పి వివి రమణకుమార్...** పసి పిల్లలపై జరుగుతున్న ఘటనలు నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గూడూరు డిఎస్పి వివి రమణ కుమార్ కోరారు. మహిళలు, చిన్నారులపై జరుగు తున్న ఘటనలు విచారకరమన్న డీఎస్పీ తల్లిదండ్రులు వారి పిల్లలకు అపరిచితులతో మాట్లాడవద్దని, వారు ఇచ్చిన తినుబండారాలు తినకూడదని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఇంటి వద్ద ఒక కంట కనిపెడుతూ ఉండాలని,ఎవరైనా అపరిచితులు, అనుమానాస్పద పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్ఐ చిన్న బలరామయ్య ఉన్నారు.

# 25బస్తాల బియ్యం వితరణ

### జనసేన ఇంఛార్జి వినుత కోటా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ప్రతి గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం 24 వారాలుగా నిర్వహిస్తున్నారు. ఈవారం 25 వవారం కావడంతో వినుత కోటా 25బియ్యం బస్తాలు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహణ సమన్వయకర్తలు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవికి వితరణ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి అన్నదానం చెయ్యడం జరిగింది. వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తిలో ప్రతి వారం అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, కావలి శివకుమార్, తోట గణేష్, భాగ్య లక్ష్మి, పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, కవిత, బాలాజీ, నితీష్, వెంకటరమణ, దుమ్ము రాయల్, శారద, గాయత్రి, సురేష్, శీను, తేజ, దినేష్, మనిలు పాల్గొన్నారు.





# అమృత్ 2.0 పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**కుప్పం, మేజర్‌న్యూస్:** అమృత్ 2.0 పథకంతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని డీకేపల్లి వద్ద అమృత్ 2.0పథకాన్ని పూజాకార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం పట్టణాల్లో తాగునీరు, మురుగునీటి వ్యవస్థలను మరింత మెరుగుపరిచేందుకు అమృత్ 2.0 పథకంలో రూ.9.21 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కుప్పం పట్టణానికి మంచినీటి సరఫరా, కుళాయి కనెక్షన్లు ఇవ్వడం, పైప్లైన్ల విస్తరణ చేనున్నట్లు వివరించారు. డీకే పల్లిలో 5ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కుప్పం ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందజేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు సోము శేఖర్, జిమ్ దాము, జాకీర్, సురేష్ కుమార్, కస్తూరి వేలు, ఎం.ఆర్.సురేష్ జనసేనపార్టీ నరేష్, బిజెపి శివశంకర్‌లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీలను నెరవేర్చాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలలో నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని పట్టణంలో రెండు సెంట్లు. రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని. నిరుపేద కుటుంబాల నుంచి అర్జీలు సేకరించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈనెల 6న ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు, రూరల్ మండల కార్యదర్శి శివకుమార్, మహిళలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం

### జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ప్రభుత్వ విప్

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ విఎంథామస్ అన్నారు. శనివారం కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్‌లు విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ ఉందన్నారు. మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపరాణి, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి రాజేందర్‌రెడ్డి, వేలాయుధం, దామోదరం, అన్నారెడ్డి రమేష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, కృష్ణాపురం జలాశయంఅధ్యక్షులు అన్నామలై, హేమంత్ రెడ్డి, సోమువెంకట కృష్ణయాదవ్ కుమార్, రవియాదవ్ తిరుమ లనాథ్, నేత ఈశ్వర్ మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్‌కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర రావు, ఎంపీడీఓ చంద్రమౌళి, ఇన్చార్జి ఈఓపిఆర్‌డి నాగరత్నమ్మ, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ పేరుతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం

## - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కలెక్టర్ వెంకటేశ్వర్



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నత విద్యా విలువలు అందించేందుకు ఎంతో కృషి చేస్తుందని,విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందిస్తుందని తెలిపారు. ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం బడి భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా నారా లోకేష్ కి ధన్యవాదాలు.రాష్ట్రంలోని 44129 స్కూల్లు కాలేజీల్లో పౌష్టికాహారాలతో కూడిన ఆహారాన్ని 33 లక్షల 81 వేల మంది విద్యార్థులకు అందిస్తున్నాం.ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న భావితరాల భవిష్యత్తు అయిన విద్యార్థులు ఆహారం కోసం ఎవరూ చదువు మానేయకూడదు అన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకుని వచ్చారు.వారానికి ఐదు రోజులు ఉడకబెట్టిన గుడ్డు చిక్కి పెడుతున్నారు ప్రాంతాల వారీగా ఆహార అలవాట్లను బట్టి మెనూ రూపొందించారు.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 1850 కోట్లు ఖర్చు చేశారు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బాగా సహకరిస్తుంది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,విద్యార్థులు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గున్నారు.

# జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 246 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు పాలనా సందర్భంగా రెవిన్యూ సదస్సులు జరుగుతున్న నేపధ్యంలో గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శనివారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లావ్యాప్తంగా శనివారం 37 గ్రామ సభలను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు భుసమస్యలు పరిష్కరించు కోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 15911 అర్జీలు అందాయని అందులో నేడు 246 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-18, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -20, క్యాస్ట్ వెరిఫికేషన్-3, మీ సేవ ద్వారా రెవెన్యూ పై-0, రీ సర్వే పై-23 , ల్యాండ్ గ్రాబింగ్ పై -0, ఫాం 22ఎ పై -1, ఆర్ ఓ ఆర్ పై -123, ఇనాం పై-0, ఇతర విషయాలకు సంబంధించి 53 వచ్చాయని తెలిపారు. ముందుగా వచ్చిన మొత్తం అర్జీలలో 296 అర్జీల సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పేద విద్యార్థులకు వరం మధ్యహ్న భోజనం: ఎమ్మెల్యే పాశిం



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వరమని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మద్యాహ్నం గూడూరులోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ విద్యలో డ్రాప్‌ఔట్స్ నివారించేందుకు ఈ పథకం దోహద పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన మధ్యాహ్నం భోజనం పథకం గురించి వివరించి వారితో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రామ్మోహన్‌రావు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యే పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలోనూ పెద్ద సంఖ్యలో తెలుగుదేవం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## తేజశ్రీ ని అభినందించిన ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జాతీయస్థాయిలో సాఫ్ట్బాల్ పోటీలో కాంస్య పథకం సాధించిన తేజశ్రీనీ ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అభినందించారు. వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తేజశ్రీ ఇటీవల జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీల్లో కాంస్య పథకాన్ని సాధించడం పట్ల విద్యార్థిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. తేజశ్రీ ఇంకా మంచి తర్ఫీదు పొంది తదుపరి పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాలని విద్యార్థికి తెలియజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పిడి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు మలుపు

## - మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభోత్సవంలో విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు మలుపు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ స్పష్టం చేశారు. శనివారం వెదురుకుప్పం మండలంలోని చవట గుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ విద్యార్థుల చదువులతోపాటు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వసతులను కల్పించడంలో ముందంజలో ఉన్నారన్నారు. ఇందులోభాగంగానే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి వారిని ఆదుకోవాలన్నదే ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృత నిశ్చయం తో ఉన్నారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని, అటువంటి వారి కోసం పరిశ్రమలు తీసుకువచ్చి వారికి ఉద్యోగాలు కల్పించాలన్న నిశ్చయంతో తాను ఉన్నానని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యతోనే విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి ఇది ఒక మలుపు అని అన్నారు. గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని, దానిని చక్కబెట్టడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. తాను సైతం ప్రభుత్వ బడుల్లో చదువుకుని, విశ్వవిద్యాలయాల్లో ఉచిత విద్యను అభ్యసించి డాక్టర్ గా రాణించడం జరిగిందని విద్యార్థులకు గుర్తు చేశారు. కళాశాలలకు కావలసిన మౌలిక వసతులను కల్పించడానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం చవటకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల తరపున ఎమ్మెల్యే థామస్ ను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, మండల స్థాయి అధికారులు,మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గంగాధర్ నెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, స్థానిక ఎంపీటీసీ రాధిక, సర్పంచ్ శిల్ప,దేవళం పేట సోక్రటీస్ కరస్పాండెంట్ గుణశేఖర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, టి ఎన్ టి యు సి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, జీడి నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మరకాల కుప్పం సుధాకర్ పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, నాయకులు రాజశేఖర వర్మ, చిట్టెమ్మ, ధర్మారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు : ఆర్డీఓ

**తడ, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూళ్లూరుపేట ఆర్డిఓ ఈ కిరణ్మయి తెలిపారు. శనివారం తడ మండలం, ఇరకం గ్రామం నందు లిరెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారులి పై కార్యక్రమంలో సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి ప్రజల నుండి మ్యుటేషన్ కొరకు 26 అర్జీలను,కొత్తగా భూమి సర్వే కొరకు 50 మంది అర్జీలు ఇవ్వగా ఆర్డీవో స్వీకరించారు.అనంతరం వ్యవసాయ భూములను పరిశీలించేందుకు ట్రాక్టర్‌లో వెళ్లి చుక్కల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్మయి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చెందిన రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సర్వే అడంగల్ వన్ బి రికార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ముటేషన్ పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ భూములకు సంబంధించి పూర్తి హక్కులను పొందాలని,ఈరోజు వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ తహశీల్దార్ శరత్ బాబు, ఆర్.ఐ , సీనియర్ అసిస్టెంట్ వనజ, విఆర్ఓ హేమంత్, పంచాయితి సెక్రటరీ మస్తాన్, ఇరకం సర్పంచ్ భర్త వినోద్, టిడిపి నాయకులు ఎక్స్ ఎంపిటిసి వాసు,జయపాల్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## తుడా టవర్స్ నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి: ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పనులు గడువు లోపు పూర్తి చేయాలని తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం తుడ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఫిబ్రవరి లోపు మోడల్ ప్లాన్, ఎగ్జిబిషన్ స్టాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తే వేలం నిర్వహించేందుకు వీలుంటుందని అన్నారు. ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, కృష్ణా రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, నిర్మాణ సంస్థ ప్రతినిధి సునీల్, తదితరులు ఉన్నారు.



# జీతాలు వచ్చాయని కమీషన్ ఇవ్వాలంట?

**- అవుట్సోర్సింగ్ టెండర్ ఇన్చార్జి డిమాండ్**
**- వీసీకి జేఏసీ నాయకుల వినతి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు సుమారుగా 120 మందికి పైగా పనిచేస్తున్నారు, వారికి నెలవారి జీతం 12 వేల రూపాయలు ఇస్తున్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితం జీతాలు వచ్చినందువలన అవుట్సోర్సింగ్ టెండర్ ఇన్చార్జి 12,000 జీతాలు వచ్చినాయి కనుక నాకు ఒక్కొక్కరు 5000 రూపాయలు కమిషన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి చేసిన నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో పని చేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులంత నిరుపేదలు కుటుంబాలు కలిగిన వారు వారికి వచ్చే 12,000 రూపాయల నుండి 5000 రూపాయలు ఈ టెండరును తీసుకున్న ఇన్చార్జిలకే ఇవ్వడంతో వారికి కుటుంబ నడుపుకోవాలంటే చాలా కష్టతరంగా ఉంటుంది కాబట్టి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల కుటుంబాల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఔట్సోర్సింగ్ టెండర్ ఇంచార్జ్‌లపై చర్యలు తీసుకొని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మన్నం ప్రేమ్ కుమార్, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు, నేషనల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందర్రాజు, బిడివిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ యుగంధర్, మాల విద్యార్థి సంఘం సుకుమార్, ఏపీ వీహెచ్ఎస్ సెక్రెటరీ ముని, విద్యార్థి నాయకులు, రాజా, ప్రభు, సాయి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# అలిపిరి పాదాలు స్వామికి వెండి పాదుకలు, ఆభరణాలు

**- టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు అందజేసిన ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి అలిపిరి పాదాల మండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామివారికి దాత ఉమ్మడి ఏపీ కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన మరికొన్ని ఆభరణాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు. శనివారం అలిపిరి పాదాల మండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్‌కు దాత వెండి పాదుకలు, వెండి కిరిటం, వరద హస్తంను విరాళంగా అందించారు. కార్యక్రమంలో టిటిడి జేఈఓ ఎం.గౌతమి, ఆలయ అర్చకులు కేబుల్ తిరుపతి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్, రమణ, ఆపరేటర్లు రమణ హరి విజయ పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి నాయకుల చేతుల మీదగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు యొక్క ఆలోచన విధానం విజన్ ఏ విధంగా ఉంటుందో అనడానికి ఈ పథకం ఒక నిదర్శనమని,ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు ఆయన పనిచేస్తారని అందులో భాగంగానే జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆలోచనతో మన ప్రియతమ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అన్నారు. అలాగే జూనియర్ కళాశాలకు అవసరమయ్యే మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియపరిచారు. విద్యార్థులందరూ బాగా చదివి మంచి వృద్ధి లోకి రావాలని తద్వారా వారి కుటుంబానికి రాష్ట్రానికి మేలు చేసి ప్రయోజకులు అవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి పి వి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని, రాళ్ళబూదుగూరు టిడిపి పార్టీ ప్రెసిడెంట్ జయరాజ్, వార్డ్ సభ్యులు వాజిత్, చంద్రకళ, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, సర్పంచ్ బాలకృష్ణ, రాళ్ళబూదుగూరు మహిళా అధ్యక్షురాలు మంజు భార్గవి రాము, బి ఎం సురేష్, మురళి, రాళ్ళబూదుగూరు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సబ్జాన్ సాబ్, రాళ్ళబూదుగూరు జడ్ పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, పలువురు నాయకులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నగర ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తాం

**- నగర పాలక సంస్థ జేసీబీ, ట్యాంకర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- తాత్కాలిక పండ్ల దుకాణాల షెడ్డులు ప్రారంభం**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చిత్తూరు నగర పాలక సంస్థ కృషి చేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం స్థానిక పీసీఆర్ కళాశాల రోడ్డులో చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన నూతన జేసీబీ, మూడు ట్యాంకర్లను ఎమ్మెల్యే మేయర్ ఎస్ అముద, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో పౌరులకు.. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిలైట్లు, రోడ్ల నిర్వహణకు సంబంధించి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇందుకోసం అవసరమైతే మరిన్ని యంత్రాలు, పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. అదనపు యంత్ర పరికరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం పాత బస్టాండ్ అభివృద్ధిలో భాగంగా.. పీసీఆర్ రోడ్డులో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఫ్రూట్ స్టాల్స్ దుకాణ షెడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాత బస్టాండ్ ను ఆధునికంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం ఇప్పటికే పురపాలక శాఖ మంత్రి నారాయణతో చర్చించడం జరిగిందన్నారు. అనంతరం కైలాసపురం శ్మశాన వాటికలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, ఎం ఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కుప్పం నియోజక వర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటనలో భాగంగా ఏర్పాట్ల నిమిత్తం శనివారం కుప్పం మండలం కంగుంది,ఎన్ టి ఆర్ స్టేడియం లో పటిష్ట భద్రత చర్యలపై స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ అధికారుల తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్.పి మణికంఠ చందోలు, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం.పటిష్టమైన బ్యారికేడింగ్ వ్యవస్థ,క్రౌడ్ మేనేజ్మెంట్, రూట్ మ్యాప్ సంబంధిత అంశాలుఏర్పాట్లు అన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులంతా ప్రోటోకాల్ ప్రకారం నడుచు కోవాలని అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఎలాంటి లోటుపాట్లకు జరగకుండా అప్రమత్తంగా విధులను నిర్వర్తించాలని, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ అడిషనల్ ఎస్పీ ఎస్.వి.రమణ,జిల్లా అడిషనల్ ఎస్.పి రాజ శేఖర్ బాబు,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజు,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి కుప్పం పర్యటనను విజయవంతం చేయండి:** సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో బాగంగా శాంతిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు పలువురు ముఖ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శివపురం గ్రామం వద్ద తన సొంత ఇంటి నిర్మాణ పనులను ఈనెల 7న పరిశీలంచనున్నట్లు పార్టీ శ్రేణులకు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి లోటు పాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి వి నాగరాజు, గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామి రెడ్డి, చంద్రశేఖర్, రుద్రప్ప, రమేష్, ఆంజనేయ రెడ్డి,కేదార్నాథ్, మునిరెడ్డి, గజేంద్ర రెడ్డి, నాగరాజు, శివ, పలువురు టిడిపి మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# శివయ్య సన్నిధిలో సినీ నిర్మాత మధుర శ్రీధర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆలయానికి దర్శక నిర్మాత మధుర శ్రీధర్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి దక్షిణ గోపురం వద్ద, ఆలయ వీఆర్వో కార్యాలయ సిబ్బంది, సినీ బోర్డు సభ్యులు, నటుడు శాంబా రషీద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం గురు దక్షిణామూర్తి సన్నిధానం వద్ద వేద పండితుల ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో విడుదల చేయనున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా గొప్ప విజయాన్ని అందుకోవాలని జ్ఞాన ప్రసూన సామెత వాయులింగేశ్వర స్వామి వారిని ప్రార్థించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటులు సాంబా రషీద్ శ్రీకాళహస్తి ఆలయంలో జరుగుతున్న పూజలు, అభిషేకాలు, సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వల్లమెడలో వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఆవిష్కరణ



**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలోని నిడిగుర్తి పంచాయతీలోని వల్లమేడు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో చిత్ర పటం ను మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాలతో రంగ రంగావైభవంగా గ్రామ పెద్దలు కమతం మస్తానయ్య, మల్లాపు సుబ్రమణ్యం, పొన్న వెంకటయ్య టిడిపి సీనియర్ నాయకులు తీపలపూడి రమణయ్య, సాగునీటి సంఘం అధ్యక్షులు మల్లాపు రామనాథం, బందిలి శంకరయ్య, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులు గత ప్రభుత్వంలో ప్రజలనుంచి సమస్యల గురించి స్పందించడంలో ఎన్నడు అధికారులు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించకపోవడంతో అర్హులైన పేద వారందరూ ఇబ్బందులకు గురై పాస్ బుక్ లో ఖాతా నెంబర్లు ఉన్న వాటిని కూడా ఆన్లైన్లో మార్చేసి ఒకరి భూములు వేరే వారిపై మార్చుకొని అమ్ముకున్న దాఖలాలు కూడా ఉన్నాయి. తొట్టంబేడు పంచాయతీలో వైకాపా ప్రభుత్వంలో స్థానికంగా ఉన్న వారికి ఇంటి స్థలాలు కేటాయించకుండా బయట ఉన్నటువంటి స్థానికేతరులకు పట్టాలు ఇవ్వడం వారికి ఇండ్లు కట్టించడం దారుణంగా తయారయిందని. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి స్థానికులకు న్యాయం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు రెవెన్యూ సిబ్బందిని కోరారు. కబ్జాకు గురైన భూములు, వరవ కాలువలు ఆక్రమించిన వారిని గుర్తించి న్యాయం చేయాలని ఆ గ్రామస్తులు, నాయకులు బాలసుబ్రమణ్యం, భాస్కర్, చంద్రబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని గుడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల అధ్యక్షులు బాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని అందులో భాగంగానే ఎన్డీఏ ప్రభుత్వం హాయంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించారని అధ్యక్షులు బాబు పేర్కొన్నారు. ఇంతకు మునుపు కేవలం పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ కళాశాలకు కూడా తేవడం ఎంతో గొప్ప విషయమని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కళాశాలలో విద్యతోపాటు ఇటువంటి పథకాన్ని విద్యార్థులు ఉపయోగించుకుని మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీదేవి, లక్ష్మణ్, ప్రిన్సిపల్ రామకృష్ణ నాయుడు, ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాకా మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు పేద విద్యార్థుల కోసం గత ప్రభుత్వం లో జూనియర్ కళాశాల విద్యార్థులకు నిలిపి వేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల బాలికల కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజ నంను బొజ్జల బృందమ్మ ప్రారంభించారు. బొజ్జల బృందమ్మ విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు కావలసిన వసతులను అడిగి తెలుసుకుని. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ద్వారా వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల కోసం బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేసిన కృషిని ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తలను పరామర్శించిన ప్రభుత్వ విప్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను రాష్ట్ర ప్రభుత్వ విప్ వి ఎం థామస్ పరామర్శించారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమీపంలో హెూటల్ నడుపుతున్న మునికృష్ణయ్య గత నెలలో వర్షాలకు మరి చెట్టు పడడంతో తీవ్రంగా గాయపడి ఆయనను ఎమ్మెల్యే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్ అనారోగ్యంతో బాధపడుతున్న అతన్ని పరామర్శించారు, అదేవిధంగా పాదిరికుప్పం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ దామోదర%శీ% అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంగల్రా యాదవ్ , ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కృష్ణాపురం ఆశయం అధ్యక్షులు అన్నామలై, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, అన్నారెడ్డి హేమంత్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రమేష్, గుండయ్య, వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కామిరెడ్డికి పలువురు అభినందనలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరో పదవిని కట్టబెట్టారు. వైసీపీ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధిగా కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి పదవి దక్కడంతో మండలంలోని పలువురు వైసీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా చరవాణిలో అభినందనలు తెలిపారు.మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం వైసీపీ జిల్లా అధికార ప్రతినిది కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి చరవాణిలో అభినందనలు తెలిపారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కార్యక్రమాన్ని సుళ్ళూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఈ మధ్యాహ్నం భోజన పథకానికి ఎంతోమంది పేదవారి ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం చాలా సంతోషమని తెలియజేశారు, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 1854 కోట్లు ఖర్చు అవుతుందని, ఆయా ప్రాంతాలను బట్టి వారు రుచులకు అనుగుణంగా ఆహార పట్టిక తయారు చేయడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ఉన్న గుడ్లు, చిక్కిలు బిల్లులు 260 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత చెల్లించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో పాటు అక్కడే భోం చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, ఏజీ కిషోర్,పచ్చ మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు,నలజం రాము,కాటయ్య, శ్రీధర్, రవి, శ్రీనివాసులు, మునస్వామి, రమణయ్య, అలీ, గుర్రం ప్రసాద్, వెంకట్రాయలు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వలంటరీ వ్యవస్థను కొనసాగించండి : వలంటీర్ల నిరసన

**- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టిన వలంటీర్లు**
**- పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు తక్షణమే ఇవ్వాలి**
**- దీక్షలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** గ్రామ వార్డు వలంటరీ వ్యవస్థను కొనసాగించాలని, వారికి పెండింగ్లో ఉన్న ఆరు మాసాల వేతనాలు తక్షణం చెల్లించాలని, బలవంతంగా రిజైన్ చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, రూ.5000 నుండి రూ.10,000 వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వలంటీర్లు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వలంటీర్లు చేస్తున్నారు దీక్ష కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, వలంటరీ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు టి రామకృష్ణ ఇరువురు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు మునుపు ఎక్కడ సభలో పెట్టిన ఎక్కడ సమావేశాలలో మాట్లాడిన వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని వారికి ఇప్పుడిస్తున్న 5000 వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని మేం అధికారంలోకి వస్తే పదివేలు పెంచుతామని చంద్రబాబు నాయుడు స్వయానా ప్రతి మీటింగ్ లోను హామీలు ఇచ్చారని ఆ హామీనీ తక్షణమే అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ దగ్గర వారి సేవను వినియోగించుకోకుండా పక్కన పెట్టేసి వారికి వేతనాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని వెంటనే వారికి పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఎన్నికలకు మునుపు బలవంతంగా రిజైన్ చేయించిన వారి దగ్గర వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వలంటరీలు ప్రతి 50 ఇండ్లకు సంబంధించి ఏ సమస్య ఉన్నా విద్యార్థులకు సంబంధించి గాని లేదా 50లలో ఏ సమస్య ఉన్న ఏ సర్టిఫికెట్ కావాలన్నా లబ్ధిదారులు కావాల్సిన డాక్యుమెంట్స్ ఇస్తే వారికి ఏ సర్టిఫికెట్ కావాలో అప్లై చేసి నేరుగా ఇంటికి తీసుకెళ్ళిస్తున్న వలంటీర్లను పక్కన పెట్టడం అన్యాయమన్నారు. గత నెల డిసెంబర్ 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని ఈ రెవెన్యూ సదస్సును ఎంతమంది అర్హులు ప్రజలు ఉపయోగించుకున్నారు. ఉపయోగించుకున్న వారికంటే వారి సమస్యలను కనీసం అర్జీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఎవరు వాలంటీర్లకు జీతాలు పెంచమని వారి సమస్యల గురించి ప్రస్తావించమని అడక్కపోయినా ఆయనే మాట్లాడాడు కనుక ఇప్పుడు వారి సమస్య పరిష్కరించాల్సింది వారికి న్యాయం చేయాల్సింది కూడా సీఎం బాధ్యత తీసుకొని చేయాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో వలంటీర్లు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి సుబ్రమణ్యం కే వేణుగోపాల్ ఎస్ జయచంద్ర పి.బుజ్జి పి.సాయిలక్ష్మి ఎం.నరేంద్ర పి రమేష్ వాలంటరీలు సుప్రజ మురళి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం తనిఖీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలపేట ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 147 మంది విద్యార్థులకుగాను 142 మంది హాజరైనట్లు ఎంపీడీవో గుర్తించారు. విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, నాణ్యత గురించి పిల్లలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు తప్పకుండా పాటించాలని, వ్యక్తిగత పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో రాయలపేట పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్, గ్రామపంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ సోమశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.



## చెరువును రాళ్లతో పూడ్చేస్తున్నారు!

**- వేస్ట్ రాళ్లను తొలగించాలని గ్రామస్తుల డిమాండ్**



**యాదమరి, మేజర్‌న్యూస్:** చెన్నై –బెంగళూరు నేషనల్ హైవే నిర్మిస్తున్న నేపథ్యంలో చెరువులో పూడికలు తీయాల్సింది పోయి చెరువులో వేస్ట్ రాళ్లు అంతా తెచ్చి వేసి నింపుతారా అంటూ మండలంలోని బండి వాళ్ళ ఊరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మూడు గంటల ప్రాంతంలో ఎమ్మార్వో పార్థసారథి ను చెరువు సందర్శించాలని గ్రామస్తులు కోరారు. చెరువులో వేసిన రాళ్ళను చూపించి చెరువులలో పూడికలు తీయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తున్న నేపథ్యంలో బండి వాళ్ళ ఊరు చెరువులో మాత్రం రాళ్లతో నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వంకలలో రాళ్లు నింపేయడంతో నీళ్లు మొత్తం మా భూముల్లో ప్రవహిస్తుందని పంట నష్టపోతున్నామని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మా సమస్యను పరిష్కరించాలని రాళ్లు మొత్తం తొలగించాలని డిమాండ్ చేశారు. ఎంఆర్ఓ పార్థసారథి మాట్లాడుతూ మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మాట ఇచ్చి మడమ తిప్పిన అమర్ రాజా



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తన కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చి మడమతిప్పిన అమర్ రాజా ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యాదమరి మండలానికి చెందిన బాధితురాలు అమరావతి కోరారు. ఆమెకు జరిగిన అన్యాయాన్ని శనివారం మీడియాకు వెల్లడిస్తూ గత ఏడాది నవంబర్ 5వ తేదీన తన కుమారుడు మునిష్ మోర్దానపల్లి అమరరాజ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తూ తిరిగి ఇంటికి వచ్చే సమయంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఫ్యాక్టరీ లోపల బైక్ నుండి కిందపడి, ఆస్పత్రికి తరలించే లోపల మార్గమధ్యం లోనే మరణించారన్నారు. ఫ్యాక్టరీ యజమానులు తనకు తన కుటుంబానికి ఆసరాగా అండగా ఉంటానని, తన కుమారుడికి ఇచ్చే జీతం మొత్తాన్ని పింఛన్గా ఇస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు మడమ తిప్పారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని తన కుటుంబాన్ని ఆదుకోవాలని మీడియా ముఖంగా కోరారు.

## ప్రజల భూ సమస్య పరిష్కారం రెవెన్యూ సదస్సులతోనే సాధ్యం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గ్రామాలలో నెలకొన్న ప్రజల భూ సమస్యల పరిష్కారం రెవెన్యూ సదస్సుల తోనే సాధ్యమవుతుందని మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం పెనుమూరు మండలంలోని సాతంభాకం గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే అధికారులను తీసుకురావడం జరిగింది అన్నారు. ముఖ్యంగా గ్రామాలలోని రైతులు తమ భూముల వివరాలను రికార్డుల పరంగా సరిచూసుకోవాలని ఏదైనా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమణ పై వస్తున్న ఫిర్యాదులను త్వరలోనే చర్యలను చేపడతామని సూచించారు. అనంతరం భూ సమస్యలపై లబ్ధిదారుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయచంద్ర రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**వి.కోట, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయుడు ప్రారంభించారు. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. సరైన ఆహారం ఉన్నప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టగలుగుతారనే ఉద్దేశంతో.. కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఇకపై కళాశాల విద్యార్థులకు సైతం అందనుంది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ రెడ్డి ఎంఈఓ చంద్రశేఖర్ మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, చౌడప్ప, షణ్ముగం,కోదండ రెడ్డి,ఈశ్వర్ గౌడ్,జనార్దన్ రెడ్డి,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రెయిలీ జయంతి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల పట్టణంలోని భవిత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని భవిత పాఠశాల నందు ఉపాధ్యాయురాలు విటి.భార్గవి ఆధ్వర్యంలో ఎన్‌పి ఆర్‌డి అధ్యక్షురాలు నాదెళ్ల శాంతకుమారి సాకారంతో డా.లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా కంటి వైద్యులు డా.సాయిరాం, దంత వైద్యులు డా.నాగరత్నమ్మ, ఎంఈఓలు శ్రీనివాసులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాసామగ్రి, దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు కంటి, పంటి వైద్య పరీక్షలు చేసి డాక్టర్ల చేతుల మీదుగా మందులు అందజేసి తగు సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దివ్యాంగులగా ఉన్నామని బాధ వద్దని లక్ష్యంతో ముందుకు సాగి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సాధించాలని కోరారు. నాదెళ్ల శాంతకుమారి చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. అలాగే శాంతకుమారి మాట్లాడుతూ బ్రెయిలీ జయంతి వేడుకలను విద్యార్థులు నడుమ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. విచ్చేసిన అతిథులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సూర్యకుమారి, దివ్యాంగుల ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో ఉంటా .. బీజేపీకి సేవ చేస్తా



**సూళ్లూరుపేట మేజర్,న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర , జిల్లా నాయకుల ఆదేశాలతో సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులుగా అత్తిరాల కిరణ్ నియ మించడం జరిగింది , ఇందులో భాగంగా శనివారం అనుక్షుల కిరణ్ నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నా మీద ఉన్న నమ్మకంతో నాకు పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. నేను భారతీయ జనతా పార్టీకి సేవ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన పై ప్రజలకు తెలియ పరస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవాభావంతో ఇటు నాయకులకు కార్యకర్తలకు తోడుగా ఉంటూ అభివృద్ధి చేయాలన్నదే నాలక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వంలో బాగసాములుగా ఉన్న తెలుగుదేశం, జనసేనా, నాయకుల సహకారంతో పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. అంతే కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన ఇన్స్యూరెన్స్, ఆడ పిల్లల కోసం సుకన్య , రైతులకు రైతు భరోసా' సబ్సిడితో రైతులకు టాక్టర్లు, జాతీయ ఉపాధి హామి పథకం, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యం, పేదలకు ఇల్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని వాటిని గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాలకు సమానంగా పదవులు ఇచ్చి వారికి సముచిత స్థానం కల్పించడం అందిరికి సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట మహిళా మోర్చ నాయకురాలు బెజవాడ విజయ, సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్ చార్జీ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, తన్నీరు శేషగిరిరావు, శ్రీనివాసులరెడ్డి, మనోహర్, సాగర్, కొండయ్య, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్ రైడ్.. సేఫ్ లైఫ్
# హెల్మెట్ ధరించండి..భద్రంగా ఉండండి

**- హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగానే పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో ఎస్డిపిఓ రవికుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ద్విచక్ర వాహనదారులతో సంభాషించి హెల్మెట్ భద్రత గురించి వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ ఎందుకు ధరించాలి? ప్రాణాలను కాపాడుతుంది: హెల్మెట్‌లు తలకు గాయం అయ్యే ప్రమాదాన్ని, మరణాన్ని తగ్గిస్తాయి. మీ భవిష్యత్తును రక్షిస్తుంది: తల గాయం మీ విద్య, వృత్తి మరియు వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది, దానివల్ల మి భవిషత్తు అంధకారంలో పడుతుంది. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి హెల్మెట్ ధరించండిలి: ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలి. వేగ పరిమితులను అనుసరించండిలి, ముఖ్యంగా స్కూల్ జోన్‌లు, నివాస ప్రాంతాలలో వేగం చేయవద్దు. జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించండిలి, నిర్దేశించిన జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్లను దాటాలి. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించండిలి, రెడ్ లైట్ల వద్ద ఆగండి, సిగ్నల్స్ జంప్ చేయవద్దు. రిఫ్లెక్టర్లు, లైట్లను ఉపయోగించండిలి, మీ వాహనంలో ఫంక్షనల్ లైట్లు, రిఫ్లెక్టర్లు ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల కలిగే పరిణామాలు, జరిమానాలులి, జరిమానాలు లేదా మీ లైసెన్స్ సస్పెండ్ చేయబడవచ్చు ప్రమాదాలు, గాయాలు, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు, గాయాలు లేదా మరణానికి కూడా దారితీయవచ్చు. బాధ్యత గల పౌరుడుగా ఉండండి. ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించండి, హెల్మెట్ ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సిఐ సురేంద్ర నాయుడు పుత్తూరు రూరల్ సీఐ రవీంద్ర ఎస్ఐ ఓబయ్య తదితర పోలీసులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆకలి తీర్చడానికే మధ్యాహ్న భోజనం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద విద్యార్థుల ఆకలి తీర్చడానికే కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టిందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ చెప్పారు. తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీకాళహస్తి బాలుర జూనియర్ కళాశాలలో శనివారం ఆమె డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభించారు. విద్యార్థులకు ఆమె స్వయంగా భోజనం వడ్డించారు. అదేవిధంగా



విద్యార్థులతో కలసి బొజ్జల బృందమ్మ భోంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడతామని హామీ ఇచ్చారన్నారు. నాడు ఇచ్చిన హామీ మేరకు నేడు జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టారన్నారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం వలన పేద విద్యార్థుల ఆకలి తీర్చవచ్చని బొజ్జల బృందమ్మ అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే వారిలో చాలా మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి నోచుకునే వారు కాదన్నారు. అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో పేద విద్యార్థుల ఆకలి తీర్చే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రారంభించిన ఈ పథకం సవ్యంగా నడవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరుకున్నారు. విద్యార్థులు కూడా ఈ అవకాశం వినియోగించుకోవాలని బొజ్జల బృందమ్మ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలసరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాపానాయుడు పేట ఉన్నత పాఠశాలలో ఉన్న 15 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ పాల్గొని స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా పేద పిల్లలకు సైకిల్ ఇవ్వడం చాలా అభినందనీయమని ప్రతి ఒక్క విద్యార్థి దీనిని సక్రమంగా వినియోగించుకొని అందరూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జ్ఞాన రాధిక మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యక్రమం ద్వారా సైకిల్స్ పంపిణీ చేయడం చాలా అభినందనీయం కుక్కల గుంట. ఆర్.వి కండ్రిక గ్రామాల నుండి వచ్చే ట్రైబల్ విద్యార్థులు రోజు 7 కిలోమీటర్లు నుండి రావాలి. ఈరోజు స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా సైకిల్స్ ఇవ్వడం వలన వారు ప్రతి రోజు స్కూల్‌కి హాజరు అవుతారు అని ఈ కార్యక్రమం పేద విద్యార్థులు జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది. అని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ మరుపూరి శేఖర్ మాట్లాడుతూ సైకిల్ పంపిణి కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు 15 సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ప్రతి విద్యార్థిని పాఠశాలకు నిలిచిపోకుండా వెళ్లడానికి మరియు ఆడపిల్లల భద్రత పరంగా కూడా ఉంటుంది అని మా సంస్థ ఉద్దేశం.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఇంచార్జి తేజోవతి. ప్రముఖ సంఘ సేవకులు చంద్రశేఖర్. స్ఫూర్తి ఫౌండేషన్ టీచర్స్. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం బహిరంగ సభను
# విజయవంతం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో నియోజక వర్గం నుంచి భారీ ఎత్తున బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియో జక వర్గం నుంచి ప్రైవేటు బస్సులు, కార్లు, రైలు మార్గంలో విజయ వాడ, గన్నవరం విమానాశ్రయం సమీపంలో ఉన్న కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్‌లో హైందవ శంఖారావం బహిరంగ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ చరవాణిలో మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం 12 గంటలకు జరుగు హైందవ శంఖారావం బహిరంగ సభకు లక్షలాది సంఖ్యలో హిందువులు పాల్గొంటారన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా గత వైసీపీ పార్టీ పాలకులు దేవాలయాల విధ్వంసులు, ఎండోమెంట్ ఆస్తుల అన్యాక్రాంతం మొదలైన అంశాలు మీద బహిరంగం సభలో వక్తలు మాట్లాడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, సీనియర్ నేతలు కునాటి నాగరాజు, ఇమ్మిడి శెట్టి మోహన్, శ్రీపురం సుధాకర్, వి. ఈశ్వరయ్య, వేలూరు శేఖర్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పెద్దాపాలెం రవి అచ్చారీ ఆర్. హరీష్ రెడ్డి, బాగిర్తీ వెంకటేష్, ఆముదల మునిరాజా, చంద్రయ్య, సజ్జా హరీష్, కాశీ రాజనాల, కోట వెంకటేష్, సిద్ధూ, నాని, గిరిధర్ సాయి, ఎన్ గోపి, వంశీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**వాకాడు, మేజర్‌న్యూస్:** కోట ప్రాజెక్టు వాకాడు మండలం నెల్లిపూడి పంచాయితీ పరిధిలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలోని అంగన్వాడీ కేద్రంలో విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ప్రతి నెల 5వ తేదిన జరుపుకునే వేడుక యర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుజిషన్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకిఆట, మాట, పాట, కథలు, సృజనాత్మకత, సంసిద్ధతతో కూడిన అంగనవాడీ విద్యను పిల్లలకు,తల్లకు అవగాహన కల్పించారు. ప్రవేట్‌విద్యా విధానంలో డబ్బులు పెట్టుకోవాలి. అంగన్వాడి కేంద్రాలలో అన్ని గవర్నమెంట్ ఇస్తూ వాళ్ళకి ఆరోగ్యంగా ఉన్నారా లేదా పిల్లలు బరువులతో పాటు వైద్య పరీక్షల నిమిత్తం ప్రతినెలా ఏఎన్ఎం, సిహెచ్ఒ, ఎంపీహెచ్, కూడా ప్రతినెలా వచ్చి చెకప్ చేస్తారు. అలాగే 104కూడా ప్రతినెలా వచ్చి పిల్లలను చెకప్ చేస్తారు. పిల్లలని ఆనందంగా ఉండేలా అంగనవాడీ కేంద్రంలో ఉన్న ఆటలు,పాటలు, కథలు ద్వారా పిల్లలు సంతోషంగా గడుపుతారు. ప్రైవేటుపాఠశాలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాలు పని చేస్తాయని ఈసీసీఈడే ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చెన్నమ్మ, నాగమణి, నవరత్న, ఆశావర్కర్ సావిత్రమ్మ, ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేష్ పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన వస్త్రాన్ని శ్రీవారికి సమర్పించిన తెలంగాణ యువకుడు

### అగ్గిపెట్టెలో అమరే పట్టుచీర స్వామివారికి సమర్పణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారికి రాజాధి రాజుల కాలం నుంచి ఎన్నో కానుకలు., మరెన్నో మణులు మాణిక్యాలు పొదిగిన ఆభరణాలు సమర్పించారు. ఏడాదికి ఏడాది హుండీలో కానుకలు సైతం రికార్డు స్థాయిలో సమర్పిస్తున్నారు. అరుదైన వస్త్రాన్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకుడు శ్రీవారికి సమర్పించారు. స్వామి వారికీ సమర్పించే వస్త్రాలు ప్రత్యేకంగా ఉండాలనే ఉద్దేశంతో రెండు రకాల చీరలు తయారు చేసారు. తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నల్ల విజయ చేనేత కళాకారుడు. ఎన్నో చేనేత వస్త్రాలు తయారు చేయడంలో ఆయన నేర్పరి. స్వామి వారికీ ప్రత్యేక వస్త్రాన్ని సమర్పించాలని సంకల్పించాడు. 5.5మీటర్ల పొడవు, 48ఇంచుల వెడల్పుతో రెండు చీరలు తయారు చేశారు. గతంలో సైతం స్వామి వారికి అగ్గిపెట్టెలో పట్టే రెండు రకాల చీరలను తయారు చేసి సమర్పించాడు. ఈ పట్టుచీర తయారీకి దాదాపు 25రోజుల వ్యవధి పట్టిందన్నారు. అగ్గిపెట్టెలో అమరే పట్టుచీరను శనివారం ఉదయం శ్రీవారి ఆలయం వద్ద టీటీడీ ఈవో శ్యామల రావుకు చూపించారు. రేపు ఉదయం శ్రీవారి దర్శించుకుని హుండీలో చీరను సమర్పించనున్నారు.



## అస్వస్థతకు గురైన చిన్నారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చిన్నపాటి అస్వస్థతకు గురి అయిన చిన్నారులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించారు. చిన్నారులకు అస్వస్థత అయిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే నాని హుటాహుటిన స్థానిక నాయకులతో కలిసి చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. డాక్టర్‌తో చర్చించి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఇది చిన్నపాటి విషయమన్నారు. కొంత సమయానికి అందరూ తేరుకుంటారని వైద్యులు చెప్పిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారు. మధ్యాహ్నం భోజనం సరిగా ఉడకనందువలన విద్యార్థినులకు అజీర్ణం చేసిందని, దీనికి మించి ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదన్నారు. ఇకమీదట ప్రతి పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకాలు తీసుకోవాలని చెప్పారు. మధ్యాహ్న భోజనంలో ఏదైనా తేడా వస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళనున్నట్లు తెలియజేశారు. మధ్యాహ్నం భోజనంపైన మరింత నిశితపరిశీలన ఉండే విధంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకుపోనున్నట్లు వివరించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కూడా మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. విద్యార్థినులు దేవుని దయవల్ల చిన్నపాటి అస్వస్థత నుంచి తేరుకున్నారన్నారు. సకాలంలో స్పందించి ఉత్తమ వైద్యాన్ని అందించిన వైద్యబృందానికి అభి నందనలు తెలిపారు. చిన్నారులను ఆసుపత్రికి తరలించడంలో ఉపాధ్యాయులు చూపిన కృషి అభినందనీయమని చెప్పారు.



## 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.. ఒకరు అరెస్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుమల శేషాచలం అటవీప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ.షరీఫ్‌ల మార్గ నిర్దేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ టీమ్ శుక్రవారం రాత్రి నుంచి తిరుమల శేషాచలం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం ఒక ప్రాంతంలో ఒక వ్యక్తి కనిపించాడు. అతను పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నారు. అతనిని విచారించగా ఒక డంప్‌లో దాచి ఉంచిన 12ఎర్రచందనం దుంగలు చూపించాడు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేశారు. దుంగలతో సహా తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

### బాలికల హాస్టల్ ను అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తాం
### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
### హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

**పుత్తూరు, (పిచ్చాటూరు), మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పిచ్చాటూరులోని బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ కు ఎమ్మెల్యే చేరుకొని విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హాస్టల్ కు త్వరలో సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, భవనానికి మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు చక్కగా చదువుకునేందుకు అన్నీ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తానుకూడా చిన్నతనంలో సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్నానని, హాస్టల్ పరిస్థితులు, అందులో ఉన్న కష్టాలు తనకు తెలిసిందే అంటూ తనగతాన్ని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. తమ పరిస్థితిని గుర్తించి, తక్షణం స్పందించి తమకు దుప్పట్లు పంపిణీతో పాటు హాస్టల్‌కు మెరుగైన వసతులు కల్పన, రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నందుకు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గీత, ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, ఆరణియర్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు రవి రెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు వాసురెడ్డి, నాయకులు పద్దు రాజు, జయచంద్ర నాయుడు, ఎస్.ఎం సురేష్, రవి, రజని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సమస్యలు తెలుసుకునేందుకే రెవెన్యూ సదస్సులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులులో సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దారు నాగరాజు తెలిపారు. కార్వేటినగరం మండలం ఎం ఎం విలాస0 పంచాయతీలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ఐదు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రెవిన్యూ సంబంధించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, మండల సర్వేర్ బాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్ అనుబంధశాఖ అధికారులు పాల్గొన్నారు.




# రైతుల భూ సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

### మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని మోరసనపల్లి పంచాయతీ కార్యాలయం నందు రెవిన్యూ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రైతుల కొరకు శనివారం రెవెన్యూ సదస్సును మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మండల తహశీల్దారు జి.శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమ భూమికి సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు.మండల తహశీల్దారు జి.శివయ్య మాట్లాడుతూ రైతుల భూమికి సంబంధించిన మ్యుటేషన్,రీ సర్వే 22ఎ,ఆర్ ఓ ఆర్ ల్యాండ్ గ్రాబింగ్, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ మొదలైన సమస్యలపై ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీ రూపంలో తెలిపితే తక్షణం పరిష్కారం చూపుతామన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సుగుణమ్మ, నారాయణస్వామి నరేష్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,వీఆర్వో ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి ఏ ఆర్ స్వాతి ,కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, మురుగేష్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు,నారాయణ మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# అర్జీలు స్వీకరించిన తహసీల్దార్

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని జీలపాటూరు పంచాయతీలో జరిగిన రెవిన్యూ సదస్సులో తహసీల్దార్ సింగమాల ద్వారకానాద్ రెడ్డి భూ సమస్యల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరు రెవిన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.గురువారం జరిగిన రెవిన్యూ సదస్సులో 13 అర్జీలు రావడం జరిగిందని అధికారులు వెల్లడించారు.అందింన ఫిర్యాదులను త్వరగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి,మండల ,గ్రామ రెవిన్యూ అధికారులు వంశీ కృష్ణా, గ్రామ సచివాలయ సర్వేయర్ లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కరుణాకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్

**తిరుపతి మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, తిరుపతి మాజీ శాసనసభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి వారి స్వగృహంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష శనివారం ఉదయం కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్‌తో పాటు తులసి యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



# పల్లమాల గ్రామంలో రెవెన్యూ సదస్సు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పల్లమాల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు భూ సమస్యలను మండల తహసిల్దార్ మరియు ఆర్ఐ లు అందచేశారు. మండల సర్వేయర్ వీఆర్వో రెవెన్యూ అధికారులు కలిసి అర్జీలు స్వీకరించినారు. పంచాయతీ కార్యదర్శి రాజ, ఇందుకు తెలుగుదేశం నాయకులు పల్లమాల అనిల్, మాజి సర్పంచ్ పొట్టేళ్ల సురేంద్ర తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




# కార్మికులకు కమిషనర్ క్షమాపణ చెప్పాలి

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** కార్మికులను బూతులు మాట్లాడిన వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు వెంకటగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ ధర్నాని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల్ని బూతులు మాట్లాడిన వెంకటగిరి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వెంటనే కార్మికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమర్థవంతంగా పట్టణ ప్రజల సమస్యల్ని పరిష్కారం చేయడంలో గాని కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం చేతగాని ఇంచార్జ్ కమిషనర్ శ్రీధర్ ని తప్పించాలని అన్నారు. కనీసం మాట్లాడేది కూడా చేతగాని శ్రీధర్ కి ఇంచార్జ్ కమిషనర్ గా బాధ్యతలు ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. సమర్థులైన వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ గా అపాయింట్ చేయాలని అన్నారు. మున్సిపల్ ఆఫ్కాస్ సిబ్బందికి, డైలీ వేజెస్ కార్మికులకు జీతాలు ఇచ్చి పండగ గడపండి అని అడిగేందుకు ఇంచార్జ్ కమిషనర్ శ్రీధర్ కు అర్జీ ఇచ్చేందుకు వెళ్లితే వ్యంగ్యంగా జీతాలు లేవు ఏమి లేవు అని బాధ్యత లేకుండా సమాధానం చెప్పడం సరైనది కాదని అన్నారు. మీరు కమిషనర్ కదా జీతాలు ఇవ్వాల్సింది మీరే కదా అని అడిగితే బూతులు మాట్లాడడం దారుణమని అన్నారు.గూడూరులో శ్రీధర్ ఏఈ గా చేసేటప్పుడు అనేకసార్లు కార్మికులకు క్షమాపణ చెప్పడం జరిగిందని అన్నారు.జీతాలు అడిగినా ఇతర సమస్యల పరిష్కారం గురించి అడిగిన ఎంతసేపు చైర్ పర్సన్ మీద చెప్పడం నన్ను చైర్ పర్సన్ తిడుతున్నారు జీతాలు ఇవ్వద్దు అని చెప్పారు అని చెప్పడం దారుణం అన్నారు. మున్సిపాలిటీకి ప్రథమ పౌరులుగా ఉన్నటువంటి చైర్ పర్సన్ కార్మికులకి జీతాలు ఇవ్వద్దు అర్జీలు తీసుకోవద్దు అని చెప్పడం దుర్మార్గమని అన్నారు. మున్సిపాలిటీలో ప్రజలు మరియు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే చైర్పర్సన్ గానీ కమిషనర్ గాని ఉన్నారని అన్నారు. చైర్ పర్సన్ జోక్యం చేసుకొని కార్మికుల్ని వ్యంగ్యంగా బూతులు మాట్లాడిన ఇంచార్జ్ కమిషనర్ దగ్గర కార్మికులకు క్షమాపణ చెప్పించాలని అన్నారు. చైర్ పర్సన్ జోక్యం చేసుకొని ఆఫ్కాస్ సిబ్బందికి, డైలీ వేజెస్ కార్మికులకి జీతాలు చెల్లించి పండుగ గడపాలని అన్నారు. కరోనా సమయం నుండి ఇప్పటివరకు డైలీ వేజెస్ కార్మికుల్ని ఆఫ్కాస్ లోకి ఎక్కించకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. డైలీ వేజెస్ కార్మికులకు,ఆఫ్కాస్ సిబ్బందికి జీతాలు వేసేంతవరకు రోజువారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు వెంకటగిరి పట్టణ అధ్యక్షులు టి సుబ్బయ్య ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం కార్యదర్శి ప్రసాద్ సహాయ కార్యదర్శి పెంచలయ్య ఉప కోశాధికారి హరిబాబు కమిటీ సభ్యులు ఇందరమ్మ, మాధురి తదితరులు పాల్గొనడం జరిగింది.




# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

## - టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బసవరాజ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడానికి కళాశాల ప్రిన్సిపాల్ దయానంద రాజు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి ఆయన స్వయంగా విద్యార్థులకు వడ్డిస్తూ విద్యార్థులతో పాటు భోజనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి స్వయంగా నేను తినడం చాలా సంతోషంగా ఉందన్నారు కళాశాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు రావడం జరుగుతుందన్నారు వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం వల్ల కళాశాల నందు భోజనం చేసి అక్కడే ఉండి చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు ముఖ్యంగా నాణ్యమైన భోజనాన్ని మా ప్రభుత్వం పెట్టడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని తొలగించినప్పటికీ మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు అంతేకాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు విద్యను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతున్నది అన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి డిఎస్పి సుకుమార్ బాబు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందివ్వడం చాలా శుభదాయకం ఈ ఇంటర్మీడియట్ స్కూల్ కు సీనియర్ విద్యార్థిగా ఒక క్రీడాకారునిగా లక్ష రూపాయలను క్రీడల కోసం వినియోగించడానికి తన వంతు సహాయం చేస్తా అన్నారు అలాగే విద్యార్థులకు 500 ప్లేట్లు గ్లాసులు త్రాగు నీటి కోసం తన వంతు సహాయం చేస్తారు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రామచంద్రారెడ్డి విశ్రాంతి డి.ఎస్.పి సీనియర్ టిడిపి నాయకులు సుకుమార్ బాబు నీ సాలువతో సన్మానించిచారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి టిడిపి నాయకులు శ్రీకాంత్ సివిరెడ్డి పోలీస్ గిరి సమీపతి యాదవ్ దినేష్ మోహన్ రెడ్డి గంగాధర్ రమణ సుకుమార్ వెంకట ముని యాదవ్ దేశాది ప్రకాష్ చంద్ర ప్రసాద్ జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిన్న రాయల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ మండల అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై టీడీపీ నేతల దౌర్జన్యం!

**- గ్రామానికి వెళ్లే రోడ్డుపై అడ్డంగా ట్రాక్టర్ ట్రాలీ**
**- పోలీసులకు ఫిర్యాదు చేసిన దళితులు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో దళితులపై అగ్రవర్ణాలు వారు దాడులకు పాల్పడుతున్నారు. పెనుమూరు మండలంలో శనివారం దళితులపై దౌర్జన్యం చోటు చేసుకుంది. పులికల్లు పంచాయితీ చెర్లోపల్లె హరిజన వాడలో 18 కుటుంబాలు నివసిస్తున్నాయి. గత 25 సంవత్సరాలుగా దళితవాడకు రోడ్డు సౌకర్యం ఉంది. గతంలో టిడిపి ప్రభుత్వ హయంలో రూ.19 లక్షలతో మెటల్ రోడ్డు సౌకర్యం కల్పించారు. అయితే చెర్లోపల్లె హరిజనవాడ దళితులు అనుకూలంగా లేరని గత కొంత కాలంగా ఈ రోడ్డుపై వెళ్లకుండా అప్పుడప్పుడు అగ్ర కులాలవారు అడ్డుకుంటున్నారు. అయితే శనివారం కూటమి ప్రభుత్వానికి చెందిన కొందరు రోడ్డు తమకు పట్టా ఉందంటూ ట్రాక్టర్ ట్రాలీని అడ్డంగా పెట్టారు. ఈ రోడ్డుపై ఎవరు వెల్లకూడదని హుకుం జారీ చేశారు. దీంతో దళితులు చెర్లోపల్లెకు చెందిన ఎం. నరసింహులు నాయుడు, ఎం తులసి రామ నాయుడు, ఎంఎస్ గోపాల్ నాయుడు, జె.కోదండ రామ నాయుడు, జి. జయచంద్ర నాయుడులు దళితులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు అంటూ పెనుమూరు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దళితుల ఫిర్యాదున్నరకు అధికారుల సంఘటన ప్రదేశంకు వచ్చారు. అయినా అధికారులు, పోలీసులు







## కలిగిరి కొండపై ట్రెక్కింగ్

**- ఆహ్లాదకరమైన వాతావరణంలో ట్రాకింగ్ ఎంతో ఆనందదాయకం..**

**- జిల్లా అటవీ శాఖ అధికారి భరణి**

**పెనుమూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కలిగిరి కొండపై వలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతంలోని కొండ ప్రాంతాలలో ఏపీ అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యాటక కేంద్రమైన కలిగిరి కొండపై శనివారం ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారిని భరణి, జిల్లా అటవీ శాఖ రేంజ్ అధికారి థామస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిల్లా ఆటవీ శాఖ అధికారులతో కలిసి స్థానికులు కలిగిరి కొండపై ట్రక్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి బరణి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించడానికి ట్రిక్కింగ్ కార్యక్రమం వేస్తున్నట్లు చెప్పారు. అలాగే కలిగిరి కొండపై ఉన్న ప్రాంతంలోని ప్రకృతి అందాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, కొండపై నుండి దిగువకు దిగే ప్రాంతం ఎంతో సుందరంగా కనిపిస్తూ పర్యాటకులను ఇట్టే ఆకట్టుకుంటుందని వారు అన్నారు. కలిగిరి కొండను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పర్యాటక కేంద్రాల నందు అటవీ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురా అటవీ శాఖ అధికారులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## గురుకులంలో పూర్వ విద్యార్థులచే అభివృద్ధి పనులు

## నేడు గురుకుల పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు 25 లక్షలు రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు శనివారం వాకాడు లో వున్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలోని సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న మన్నారు, ఆదివారం జరగబోవు ఈ కార్యక్రమానికి ఐఏఎస్, ఐపీఎస్, ఐ ఆర్ ఎస్ ఈ రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొంటున్నారన్నారు. వీరందరూ ఇక్కడ చదివిన వారని పూర్వ విద్యార్థులను కలిసి నాటి డిసిఓలు, ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయులను మర్యాదపూర్వకంగా కలిసి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆత్మకూరు వెంకట శేషయ్య, కోణతం సుబ్రహ్మణ్యం, దండు ప్రసాద్, ఆమూరురు కిషోర్ కుమార్, బిక్కి వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.











## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జూనియర్ కళాశాల విద్యార్థులకు చేయూతను ఇవ్వటానికే డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు. చంద్రగిరి పట్టణం లోని బాలికల జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొనటానికి కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు,కూటమి పార్టీల నాయకులు, విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. పూర్ణకుంభ స్వాగతం తో కళాశాలలోనికి ఎమ్మెల్యేని తీసుకుని వెళ్లారు.భోజన పథకాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే నాని విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువ నాయకుడు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమూల మార్పులతో విద్యా వ్యవస్థకు నూతన జవాసత్వాలను అందిస్తున్నట్లు తెలిపారు. తరగతి గదులలో దేశ భవిష్యత్తు రూపు దిద్దుకుంటూ ఉన్నదన్న సత్యాన్ని గ్రహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ,ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థులకు అన్ని విధాల భరోసా కల్పించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు,క్విజ్ పోటీలు,సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులలో ముంచిదేశారని,దానిని ఒకవైపు అధిగమిస్తూ మరొకవైపు కూటమి ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం పలు పథకాలను రూపొందించి అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు అందించే విద్యాసామగ్రి పైన కూడా గత పాలకులు తమ ఫోటోలను వేసుకొని ప్రచారం చేసుకున్నారు తప్ప నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మరు నిమిషం నుంచే లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఒప్పించి విద్యా సామాగ్రి పైన,అచ్చు పుస్తకాల పైన ఫోటోలు లేకుండా చేసినట్లు గుర్తు చేశారు. విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకురావడానికి మేధావులతో చర్చించారని తెలిపారు.విద్యార్థులలో క్రమశిక్షణ నీతిని ప్రబోధించటానికి కూటమి ప్రభుత్వం గొప్ప మేధావిని సలహాదారుగా నియమించింది అన్నారు. కరువు కాలంలో కూడా పలువురికి కడుపు నింపి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతమైనదన్నారు. రాష్ట్రంలో 475 జూనియర్ కళాశాలలో 1,48,419 విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలియజేశారు.తాను ఎన్నికల ప్రచార సమయంలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని, విద్యార్థుల కష్టాలను ప్రత్యక్షంగా చూశానని ఎమ్మెల్యే నాని చెప్పారు. అప్పుడే పాఠశాలలకు, కళాశాలలకు ఏమి చేయాలో నివేదిక తయారు చేసుకున్నానని, దాని ప్రకారం పనులు చేపడుతున్నట్లు వివరించారు.పేద బిడ్డలు చదువుకొనే విద్యాసంస్థలకు "జన్మభూమి మా ఊరు" అనే నినాదంతో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలువురు దాతలను ముందుకు తీసుకు రాగలిగారని గుర్తు చేశారు.అందరి కృషితో చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థలను అపురూపంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. విద్యాసంస్థలకు అందించే ప్రతి వితరణ దేశ అభివృద్ధికి దోహదపడుతుందని నమ్మే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మార్గదర్శకత్వంలో మనం ఉండటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.గతంలో 2020 ప్రణాళికతో పలు ఉన్నత విద్యాసంస్థలను రాష్ట్రంలోనే ప్రారంభించి, పెద్ద సంఖ్యలో విద్యార్థులను విదేశాలకు పంపి ఉన్నతులుగా చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు.అదే స్ఫూర్తితో ప్రస్తుతం 2047 ప్రణాళికలు రూపొందిస్తున్నారని దానితో మన రాష్ట్రం మరింత అగ్రగామిగా అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు గురువుల శిక్షణలో ముందుండాలని చెప్పారు. దేశం మనకు ఏమిచ్చింది అని కాక,దేశానికి మనం ఏమి చేశామన్న రీతిగా విద్యార్థులందరూ ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరుకుంటున్నాము అన్నారు.విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు గురించి సభలో మాట్లాడటం అందరినీ ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన - టిటిడి ఛైర్మెన్

**- సామాన్య భక్తులకు పెద్ద పీట**

**- భక్తులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామి వారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో సామాన్య భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకునేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని టిటిడి ఛైర్మెన్ బీఆర్. నాయుడు తెలిపారు. ఈ నెల జనవరి 10 నుండి 19వ తేదీ వరకు భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మీడియాతో మాట్లాడుతూ, భక్తులు సంయమనం పాటించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారన్నారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 13 నుండి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారీకేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో ఎం.గౌతమి, సివిఎస్వో శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ ఎన్ మౌర్య, టిటిడి సీఈ సత్యనారాయణ, పోలీసు ఉన్నత అధికారులు తదితరఅధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో తహసిల్దారుపై కార్యకర్తల ఆగ్రహం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం తహసిల్దారు రమేష్ బాబు వైసిపి మత్తును వీడడం లేదని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ సమక్షంలో మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని చవట గుంట జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి తహసిల్దారు రమేష్ బాబు హాజరయ్యారు. సమావేశం ముగింపు అనంతరం తాసిల్దారు ఎదుటనే ఎమ్మెల్యే సమక్షంలో తహసిల్దారు మండలంలోని రైతుల సమస్యలను కార్యకర్తలు తీసుకువెళ్లినప్పటికీ పట్టించుకోవడంలేదని, ఇంకా వైసీపీ పాలనే అనుకొని విధులు నిర్వర్తిస్తున్నారని ఆరోపించారు. తహసిల్దారు మండలంలో రైతుల పట్ల వివక్షత చూపుతున్నారని, తహసిల్దారును బదిలీ చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు.

## అంధులకు వరం బ్రెయిలీ లిపి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** బ్రెయిలీ లిపితో అంధులు అందరితో పాటు ఉన్నత శిఖరాలను



అధిరోహించ వచ్చని ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని పాలిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం వేడుకలు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంధత్వం శాపం కాదు, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని పేర్కొన్నారు. అంధత్వం ఉన్న వారి పట్ల అభిమానం తో ఉండాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ మాధవయ్య ప్రజేంద్ర రెడ్డి శ్రీనివాసులు, మస్తాన్, కామేశ్వరి, సుగుణ తో పాటు విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ ఫిషరీస్ సెంటర్‌కు స్థల పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి పాలెంలో సముద్ర తీరాన మల్టీ పర్పస్ ఫిషరీష్ సెంటర్ ను ఏర్పాటుకు జిల్లా ఫిషరీస్ అధికారి నాగరాజు, తాసిల్దార్ రామయ్య ఎఫ్డిఓ నాయక్ స్థల పరిశీలించారు. ఫిషరీష్ జిల్లా అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య పథకం కింద తీర ప్రాంత



గ్రామాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలతో మల్టీ పర్పస్ ఫిషరీస్ సెంటర్ నిర్మాణం ద్వారా మత్స్యకారులు అభివృద్ధి చెందుతారన్నారు, మల్టీపర్పస్ ఫిషరీ సెంటర్ ద్వారా అనేక ఉపయోగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శకుంతల, ఎఫ్డిఓ లు రెడ్డి నాయక్ , రఘు, స్థానిక నాయకులు, మండల , రెవెన్యూ సిబ్బంది, ఫిషరీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్థానికులకు శ్రీవారి దర్శనం టోకెన్లు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రతి నెలా మొదటి మంగళవారం (జనవరి7)స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా జనవరి 5 ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనుంది.ఈ మేరకు తిరుపతి మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు.

## మహిళలు అభివృద్ధికి ఈసీఎల్ తోడ్పాటు: ఎస్పీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**మండలంలోని ఈసీఎల్ కంపెనీ ఈ ప్రాంతం మహిళలకు. వారి




అభివృద్ధికి కృషి చేస్తుందని ఎండి సురేష్ కండెవాల. తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. శనివారం కంపెనీ ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసీఐఎల్ కంపెనీ పరిసర ప్రాంతాలలో మహిళల అభివృద్ధికి బ్యూటిఫికేషన్ కోచింగ్ నేర్పించి వారి కుటుంబాలు అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు వరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థుల సౌకర్యం ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల, ఎంఎఫ్.సి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మరియు ఇతర నాయకులు



కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనీ పేద విద్యార్థుల సౌకర్యం, విద్యార్థులకు నాణ్యమైన పుష్టికరమైన ఆహారాన్ని అందించే సదుద్దేశముతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆశీస్సులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారి ఆలోచన మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం ఎంతో అభినందించిన విషయమన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేదానికి ఉచిత అన్నదాన పథకం ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి మెంబర్ వైద్యం శాంతారామ్, ఎమ్మెల్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వాసుదేవ రెడ్డి, ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్ , మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు రాజకుమార్ .సత్యేంద్ర శేఖర్ జిమ్ దాము,గోపీనాథ్ ,ప్రతాప్, భాగ్యలక్ష్మి త్రిలోక్,అప్పు, బిజెపి నాయకులు శివ, జనసేన నాయకులు నరేష్ మరియు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెఫర్లు తగ్గాలి... మెరుగైన సేవాలందించాలి

### ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్‌న్యూస్:** ఆస్పత్రిలో రెఫెరల్ కేసులు పూర్తిగా తగ్గించి స్థానికంగానే మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సూచించారు. పలమనేరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, కమిటీ మెంబర్లుగా నాగరాజు, సుధాకర్, ప్రైవేట్ వైద్యులు సుబ్రహ్మణ్యం, చంద్రకళలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ పలమనేరు ప్రాంతంలోని ప్రజలందరి ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ఎక్కడ అసౌకర్యం కలగకుండా సేవలందెందుకు ఏమైనా అవసరలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్, సిబ్బంది కొరత, మౌళిక సదుపాయాలు, పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు తదితర సమస్యలను వైద్యాధికారులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అంతకుముందు జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నూతనంగా ఎంపికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఆసుపత్రి సూపరిండెంట్ మమతా రాణి, ఆర్ఎంఓ శారదాదేవి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం గౌడ్, భాస్కర్ యాదవ్, ప్రమీల, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## దురలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్‌న్యూస్:** దుర అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సూచించారు. స్థానిక టీకేసి జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో రాణించి పుట్టిన గడ్డకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. సాంకేతిక విద్యతో మంచి భవిష్యత్తు ఉంటుందని కాబట్టి విద్యార్థులు టెక్నికల్ కోర్సులపై దృష్టి సారించాలన్నారు. సుదూర ప్రాంతాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకాన్ని కళాశాలలోను ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అంతకు ముందు కళాశాల యాజమాన్యం ఆయన ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, ఎంఈవో లీలారాణి, కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య శెట్టి, అధ్యాపకులు శ్రీనివాసులు, సుధా రాణి, ఎన్.ఉమా, బిఎల్ ప్రసాద్ లతో పాటు టీడీపీ నాయకులు ఆర్.బీ.సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, చాంద్ బాషా, మదన్, శ్రీధర్, కిరణ్, బీ.ఆర్.సి కుమార్, మురళీ, భాస్కర్, సుబ్బు, శీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను గూర్చి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు :వెంకిటీల

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాలను గూర్చి మాట్లాడే అర్హత మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కి లేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ జగన్ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం విధ్వంశాన్ని చవి



చూసిందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి వ్యాపారం వస్తున్న విస్తృతం చేసే ఆర్థిక అభివృద్ధిని చేసే వ్యవస్థలను తీసుకురాకపోగా టిడిపి పాలనలో వచ్చిన పెట్టుబడును సైతం కక్షపూరిత చర్యలతో తరిమి కొట్టడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారన్నారు. కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకొని భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారన్నారు.వివిధ శాఖలలో రూ.1.30లక్షల కోట్లు బకాయిలు ఉంచి వెళ్లిపోయారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలలోనే రూ.1.19 లక్షల కోట్లు అప్పు చేసిందని , సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని, సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని చంద్రబాబు విశ్వాసఘాతకుడు అని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 6 నెలలో ఆర్‌బిఐ నుండి రూ.74,287 కోట్లు అప్పు చేసారన్నారు. వాస్తవానికి ఆర్బిఐ నుంచి తీసుకున్నది రూ 42,237 కోట్లు మాత్రమే నని, ప్రపంచ బ్యాంకు వారు అమరావతికి ఇచ్చే 1 వేల కోట్లు ఋణం రాష్ట్ర ప్రభుత్వం కు ఇచ్చే ఋణం కాదని,అది కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే నిధులని తెలిపారు.అమరావతి కోసం హడ్కో ఇచ్చే 11వేలకోట్లు సిఆర్‌డిఏకి ఇచ్చే ఋణం, ఆ ఋణం అమరావతి భూములలో సిఆర్‌డిఏకి మిగులు భూమి అమ్మకం ద్వారా తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలలలో రూ.1.09 లక్షల కోట్లు పైగా వివిధ శాఖల ద్వారా ఖర్చు చేయడం జరిగినదని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ఇందులో భాగంగానే నాలుగు వేల రూపాయల ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్‌ను అద్దిస్తోందని, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలిండర్లను అందిస్తుందని, మిగిలిన పథకాలను సైతం హామీ మేరకు నెరవేర్చడం ప్రయత్నాలు చేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే ముందు తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15 వేలు, రైతులకు అన్నదాన సుఖీభవ కింద రూ 20 వేలు అమలు చేయాలని , విద్యార్థుల ఫీజు బకాయిలు దశలవారీగా చెల్లించాలని గత రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగినదని, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్ చేస్తే కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ 4 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ని చూసి ఓర్వ లేక వైకాపా నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.



## "సూర్య ఘర్ యోజన" పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### -జి.మణిగండన్ పిలుపు

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన "ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన" పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ సథరన్ పవర్ సోలార్ వెండర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.మణిగండన్ పిలుపునిచ్చారు. శనివారం ప్రైవేట్ హోటల్ లో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులకు మరింత మందికి లాభం చేకూరాలని, వినియోగదారులకు సిస్టం అమరుకోవడంలో తగిన అవగాహనను మరియు సహకారాని మా అసోసియేషన్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ రాయితీతో ప్రజలు ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుని తద్వారా విద్యుత్తు బిల్లును తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కొరకు 9885475551 నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోటకొండ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీనివాస్, శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ మధు, ట్రెజరర్ కిషోర్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 7,8 తేదీల్లో వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమాలు

### - టీడీపీ నాయకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు

**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్న్యూస్:** ఈనెల 7,8 తేదీలలో (సోమ,మంగళ వారాలు) స్థానిక మహతి కళాక్షేత్రం నందు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు డాలర్స్ గ్రూప్ సమర్పణలో తిరుపతికి చెందిన "మెగా ఇంపాక్ట్"సంస్థ ఆధ్వర్యంలో యువతకు రెండు రోజులపాటు వ్యక్తిత్వ వికాస అభివృద్ధి పై కార్యక్రమం నిర్వహిస్తామని డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను "మెగా ఇంపాక్ట్" సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమం ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని యువతీ యువకులలో నిగుడికృతమై ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసేందుకు మేధావులైన విజ్ఞాన పరులైన పలు అంశాలలో నిష్ణాతులైన వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం తిరుపతి నగరంలోని యువతి యువకులతో పాటు, గ్రామీణ ప్రాంతాలలోని యువత కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నడ్డి నారాయణ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.






## ఉద్యోగి కుమారుడు మద్యం మత్తులో హల్‌చల్!

**శ్రీకాళహస్తి మేజర్న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి గస్ట్ హౌస్ రూమ్ నెంబర్ 7 లో మందు భాబులు హల్ చల్ చేశారు. రూమ్ నంబర్ 7లో మద్యం. మాంసాహారం వివాదాలు సృష్టించారు. సంబంధిత ఉద్యోగులపై శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. వరదరాజ స్వామి గెస్ట్ హౌస్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కుమారుడు సుమారు పదిమందితో రూమ్ అద్దెకు తీసుకోవడం జరిగింది. శుక్రవారం నుండి పదిమంది నిత్యం మద్యం తాగి ఆ ప్రాంతమంతా గందరగోళం సృష్టించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శివయ్య భక్తులు కోరుతున్నారు.

## తిన్నెలపూడి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు

**కోట, మేజర్ న్యూస్ :** తిన్నెలపూడి గ్రామపంచాయతీలో గ్రామ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తుల దగ్గర తాసిల్దార్ జై జై రావు, ఆర్ఐ మధులత అర్జీలను స్వీకరించి గ్రామంలో ఏవైనా భూమి సమస్యలు ఉంటే అర్జీల రూపంలో అందజేయాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సుష్మా రెడ్డి మాట్లాడుతూ తిన్నెల్లిపూడి గ్రామంలో అనేక భూ సమస్యలు ఉన్నాయని అదే విధంగా ఇసుకను అక్రమంగా గ్రామంలో కొందరు ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నారని ఎమ్మార్వో జేజేరావుకు,ఎస్సై పవన్ కుమార్ కు అర్జీ రూపంలో అందజేశారు. ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఆయన దృష్టికి వచ్చిందని ఇసుకను గ్రామ మండల పరిధిలో సచివాలయంలో గాని మండల తాసిల్దార్ పర్మిషన్ తీసుకొని తోలుకోవాలని, అంతకుమించి ఎక్కువగా తోలితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అలాగే వాహనాలను కూడా సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని ఎస్సై తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సుష్మా రెడ్డి తాసిల్దార్ ను కోట ఎస్సై ను ఆర్ఐ ను శాలువా పూలమాలతో సత్కరించారు. తిన్నెలపూడి వీఆర్వో ఏడుకొండలు రెండు అర్జీలు ఆన్లైన్లో వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సుష్మా రెడ్డి, కోట తాసిల్దార్, కోట ఎస్సై పవన్, డిప్యూటీ తాసిల్దార్ అజ్మతుల్లా ఖాన్, ఆర్.ఐ మధులత, కోట మండలం తెలుగుదేశం పార్టీ ఉప అధ్యక్షులు అనిల్ , మండల సర్వేయర్ గోపిరెడ్డి, తిన్నెలపూడి వీఆర్వో ఏడుకొండలు, తిన్నెలపూడి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.





## పరుగులు పెడుతున్న పారిశుధ్యం

**గుడిపల్లి, మేజర్న్యూస్:** మండలంలో ఎన్నడు లేనివిధంగా పారిశుద్ధ పనులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయి అధికారులు మూకుమ్మడిగా పారిశుధ్య పనులపై పడడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆరవ తేదీ నాడు గుడిపల్లి మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా మండల అధికారులు గ్రామాల్లో పారిశుధ్య పనులు శరవేగంగా చేయిస్తున్నారు. అధికారులు పారిశుధ్య పనులు చేపిస్తుండడంతో ప్రజలు ముక్కున వేలేసకుంటున్నారు. ముఖ్యమంత్రి రావడంతో తమ గ్రామాలకు నూతన హంగులు వస్తున్నాయని ఇంతకు మునుపు కనీసం పారిశుధ్య పనులపై అధికారులు గానీ అటు నాయకులు గాని ఎవరూ కూడా చొరవ చూపకపోవడం కేవలం ముఖ్యమంత్రి వస్తున్నారని ఉద్దేశంతో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగిస్తూ బ్లీచింగ్ చేస్తూ పారిశుద్ధ పనులను చేపడుతున్నారని. ఇదేవిధంగా ముఖ్యమంత్రి రానప్పుడు కూడా గ్రామాల పరిసరాలను శుభ్రంగా ఉంచితే ఎంతో మంచిదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కార్పొరేషన్ డైరెక్టర్ నియామకాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

**కార్వేటినగరం (మేజర్న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టుగా ప్రభుత్వం నియమించారని, రాజేందర్ రెడ్డి వన్నెకుల క్షత్రియ సంఘం చెందిన సభ్యులు కారిని రెడ్డి కులంకు చెందిన వారిని డైరెక్టర్ పదవిని రద్దు చేయాలని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు వి ఎం థామస్ కు వన్నె కుల క్షత్రియ సంఘ సభ్యులు దామోదరం గంగిరెడ్డి లోక వినతిపత్రం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసంపై మున్సిపల్ స్థాయి శిక్షణ

**పుత్తూరు, మేజర్ న్యూస్:** కిషోర్ వికాసంపై పుత్తూరు అర్బన్ పరిధిలోనిఅప్పర్ ప్రైమరీ స్కూలు టీచర్లకు జూనియర్ కాలేజీ లెక్చరర్లకు వార్డు వెల్ఫేర్ అసిస్టెం ట్లకు మహిళా సంరక్షణ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ్ మాట్లాడుతూ కిషోర వికాసం ప్రస్తుత పరిస్థితులలో పిల్లలకి చాలా అవసరమని తెలిపారు. సి ఐ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ యువత సైబర్ క్రైమ్ బారిన పడి మాదకద్రవ్యాలకు తొందరగా అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ఎంఈఓ తిరుమల రాజు మాట్లాడుతూ కిశోర బాలికలను మంచి మార్గం వైపు నడిపే విధంగా చక్కని ప్రణాళికతో కృషి చేయాలని తెలియజేశారు. మెడికల్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ఆర్ కే ఎస్ కే ప్రోగ్రామ్ ద్వారా పిల్లలకి ఆరోగ్య సంరక్షణ చేయడం జరుగుతుందని, పోషకాహారం ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ యుక్త వయసు పిల్లలు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుదారి పడుతున్నారని, వారిని సరి చేయవలసిన అవసరం ఎంతో ఉందని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఐసిడిఎస్ సూపర్వైజర్లు పి సంధ్య, బి. గీతాంజలి, అనితలు వేర్వేరుగా మాట్లాడారు.



## గడ్డం వివేక్ పై వ్యక్తి గత విమర్శలు మానుకో

### -మందకృష్ణ మాదిగకు మాల మహాసభ నాయకుల హెచ్చరిక

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పై ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వ్యక్తిగత దూషణలు చేస్తే సహించబోమని తిరుపతి జిల్లా మాల మహాసభ సీనియర్ నాయకులు మల్లారపు మధు,పూతలపట్టు ప్రభాకర్ లు హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అనేది సుప్రీంకోర్టు పార్లమెంటుకు సంబంధించిన విషయమని,ఇది ఒక్క మందకృష్ణ మాదిగ ఒకరి నిర్ణయం కాదని స్పష్టం ఎస్సీ వర్గీకరణ కారణంగా ఇంతకాలం ఐకమత్యంగా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు సృష్టించడానికే..మందకృష్ణ మాదిగ వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. మాల మాదిగలను సమానంగా గౌరవించి వారికి సహాయ సహకారాలు అందించిన కుటుంబం దివంగత మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి కుటుంబం అని అన్నారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ ను వ్యక్తిగతంగా దూషించడం యావత్ ఉభయ తెలుగు రాష్ట్రాల మాల సంఘాలు తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటివి పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మందకృష్ణ మాదిగను హెచ్చరించారు.



## వరదరాజస్వామి గెస్ట్ హౌస్‌లో ఇద్దరు ఉద్యోగులు తొలగింపు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వరదరాజ స్వామి గెస్ట్ హౌస్ లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఈ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ 04.01.2025 మధ్యాహ్నం 2.15 నిమిషాలకు దేవస్థానం యొక్క అతిథి గృహం శ్రీ ప్రసన్న వరదరాజ స్వామి అతిథి గృహంలో విధులు నిర్వర్తించినటువంటి బి మాధవరెడ్డి అవుట్ సోర్సింగ్ విజి లక్ష్మీ రెడ్డి కాంట్రాక్ట్ వర్కర్‌లు వారు విధులు పట్ల నిర్లక్ష్య ధోరణితో ప్రవర్తించి దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించారు. వారిని తక్షణమే విధులు నుండి తొలగించామని కార్యనిర్వహణాధికారి టీ బాపిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖధికారి వరలక్ష్మి శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు, రానున్న పదవతరగతి పరీక్షల నేపథ్యంలో అందరూ సమిష్టిగా కృషిచేసి మంచి ఫలితాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి ముక్తార్ అహ్మద్ నాయకులు, వేణు, జగదీష్, మధు, అఫ్జాల్, ఇబ్రహీం, లక్షిపతి, కృష్ణమూర్తి, గౌస్, సమద్ రూట అధ్యక్షులు మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు సాధనకై ధర్నా జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపు మేరకు శ్రీకాళహస్తి పట్టణం కూరగాయల మార్కెట్ పరిధిలోని నిరుపేదలకు ఇంటిస్థలాలు కొరకు జలమాల గురవయ్య నియోజకవర్గం సెక్రటరీ. శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొద్ద గోపి ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి వీధి విక్రయదారులు నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. 6 తేదీ శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించేందుకు పట్టణ పరిధిలో పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## వన వేణుగోపాలస్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం విశేష పూజలు వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.



## గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం

**యదమరి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం వారి గ్రామాల్లోనే అందించే నిమిత్తమే 104 ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిదని వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ తెలిపారు. శనివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో 104 సంచార వైద్యం వాహనంతో పాటు వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చిన్న చిన్న జబ్బులకు వారి గ్రామాల్లోనే వైద్య పరీక్షలు చేసి చికిత్సలన్నించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.



గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా వారికి వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకునే విధంగా వైద్య సిబ్బంది కూడా అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 14 రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి 17 రకాల మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ మేలు హెల్త్ వర్కర్ సురేందర్ రెడ్డి ఏఎన్ఎం ,ఆశ కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ఆలోచన ఫలితమే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యార్థులు ఆరోగ్యవంతమైన విద్యాభ్యాసం సాగించాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆలోచన ఫలితంగానే నేడు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" ను శనివారం చిత్తూరు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం బిఎన్‌ఆర్ పేట జూనియర్ కళాశాల, చిత్తూరు పీసీఆర్ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని.. ఈ దశలో సరిగ్గా భోజనం చేయకపోవడం వల్ల చదువుపై దృష్టి సారించలేరని, ఈ లోటు సరిదిద్ది విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించి వారు చక్కగా చదువుకునేలా చేయడం కోసమే రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇలాంటి గొప్ప పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన మేరకు డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. మంచి కార్యక్రమాలు చేపట్టడం, మంచి పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు మరింత మంచి జరిగే కార్యక్రమాలు చేపడతామని, చిత్తూరులోనూ ఐటీ పరంగా అభివృద్ధి పనులు చేపట్టి.. ఇక్కడే ఉపాధి అవకాశాలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తుందని.. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, యువతకు మరిన్ని మంచి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పీసీఆర్ కళాశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. బీఎన్ఆర్ పేట కళాశాలలో జరిగిన కార్యక్రమంలో స్థలదాత చంద్రప్రకాష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయ పాల్గొన్నారు. పీసీఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, డివైఈవో సయ్యద్ మౌలానా, ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ మజీబ్, ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి




**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం భవిత కేంద్రంలో శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి గొప్పతనం గురించి పలువురు వివరించారు. ఆయన కనిపెట్టిన లిపి ఎంతో మంది అంధులకు ఉపయోగపడుతోందన్నారు. బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు భారతి, భాస్కర్, సహిత ఉపాధ్యాయులు నాగరాజు, చైతన్య, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లక్షల విఐపి బ్రేక్ టికెట్లను స్వాహా చేసిన టీటీడీ మాజీ చైర్మన్

### విదేశీ డాలర్లని ఏం చేశారో వైవి సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి
### చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు డిమాండ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ల వైసిపి హయాంలో నాలుగు లక్షల విఐపి బ్రేక్ టికెట్లు అమ్ముకున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు శనివారం చిత్తూరు నగరంలోని స్థానిక టిడిపి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ సంవత్సరానికి లక్ష టికెట్లు చొప్పున స్వామి వారి దర్శన టికెట్లని స్వాహా చేశారని , వై వి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి బాగున్నటువంటి దేవాదాయ సత్రాలను కూలదోయడం, పునర్నిర్మాణం పేరుతో మళ్లీ సత్రాలు నిర్మించడానికి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి వైసిపి అనుకూలమైనటువంటి కార్యకర్తలకి పనులు అప్పజెప్పారని లడ్డూల తయారీలో నాసిరకమైనటువంటి వస్తువులు వాడి తమ సొంత కాంట్రాక్టర్ల ద్వారా వస్తువులు కొనుగోలు చేసి లడ్డులు తయారీలో చేతివాటం చూపించారన్నారు. శ్రీ వాణి ట్రస్ట్ పేరిట, ట్రస్ట్ ఏర్పాటు చేసి కనీసం ఆడిటింగ్ లేకుండా భక్తుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి దిగమింగారన్నారు. ఉద్యోగ నియామకాల్లో సైతం పెద్ద ఎత్తున తమ సొంత కార్యకర్తలకు పెద్దపీట వేసి టిటిడిలో, అనుబంధ విద్యాసంస్థల్లో, వైద్యశాలల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాల్ని అమ్ముకొని తిన్నారన్నారు. కనీస విద్యా అర్హత లేకున్నా తమ వారికి ఎస్వీబీసీలో ,ఇతర విద్యాసంస్థల్లో వైద్యశాలలో ఉద్యోగాలు కట్టబెట్టి స్వామి వారి డబ్బుల్ని పెద్ద ఎత్తున బెల్లం పప్పు పంచారన్నారు. అదేవిధంగా పరకామణిలో విదేశీ డాలర్లను సహితం పక్కదారి పట్టించి దోచుకుని తిన్న పెద్దమనిషి వైవి సుబ్బారెడ్డి అని ఇంత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేసి దోచుకుని తిన్న తిమింగలం వై వి సుబ్బారెడ్డి, దైవభక్తి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, తిరుమల శ్రీవారి క్షేత్రంలో స్వామివారిని అడ్డం పెట్టుకుని దోచుకుని తిన్న డబ్బులు అన్నిటిని సిబిసిఐడి విచారణ జరిపించి మొత్తం వెలికి తీస్తామన్నారు.ఈ మీడియా సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి మండల కోశాధికారి జ్యోతి, మాత్యం రామచంద్ర , వేముల హరిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ

## పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..

**పూతలపట్టు ( మేజర్ న్యూస్) :** పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు శనివారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించిన నేపథ్యంలో పూతలపట్టు జూనియర్ కళాశాలో ముఖ్య అతిధిగా హాజరైన లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారులి ముందుగా పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని తరగతి గదులను సందర్శించారు. అనంతరం తరగతి గదుల్లో విద్యా భోధనపై విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం ఆయన పరిశీలించి స్వయంగా విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆయన విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన, మరియు కష్టపడి చదివే పద్ధతుల గురించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. "విద్యార్థుల భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ" అని ఆయన చెప్పారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు." విద్యార్థులు స్వప్నాలను చూసే దశను మాత్రమే కాదు.. వాటిని సాకారం చేసే దిశగా కృషి చేయాలన్నారు. విజయం సాధించడానికి కృషి, పట్టుదల, మరియు నిబద్ధత ముఖ్యమైన ఆయుధాలు," అని ఆయన అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవడంలో కళాశాల అందిస్తున్న విద్య మరియు పథకాలు ఎంతగానో సహాయపడతాయన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మరింత ఉత్సాహంగా చదువుకునే అవకాశం పొందుతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సమస్యలను వినేందుకు మరియు వాటిని పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# భవిత కేంద్రంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు భవిత కేంద్రంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మెయిన్ పుత్తూరు భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు బి. తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, విద్యార్థులు, తల్లిదండ్రుల ఆధర్వంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకలలో ఎంఈఓ బి తిరుమల రాజు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ని ఆదర్శంగా తీసుకోమని, ప్రత్యేక అవసరాలు గల తల్లిదండ్రులకు, అంధ విద్యార్థులకు ఉపయోగపడే బ్రెయిలీ లిపి గురించి, లూయిస్ బ్రెయిలీ ప్రత్యేకతను గురించి ఆయన అంధులకు వ్రాయడానికి, చదవడానికి ప్రపంచానికి ఎంతో ఉపయోగపడ్డారని తెలియజేశారు. ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్( సహిత విద్య)లో భాగంగా భవిత పాఠశాలలోని విద్యార్థులను రోజుకు ఒక గంట సేపు మెయిన్ పాఠశాలలోని తరగతి విద్యార్థులతో కలసి వారితో ఉంటే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వీరి జ్ఞాన సామర్థ్యం పెంపొందించుకుంటారు. అలాగే సహా విద్యార్థి విద్యా బోధన అందుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులను కూడా భవితా కేంద్రంలో ఉన్న విద్యార్థులతో ఇంటరక్టివ్ అవ్వాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఎంఈఓ 2 బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ యొక్క జన్మదిన శుభాకాంక్షలు పిల్లలకు తెలియజేసి బ్రెయిలీ లిపిని గురించి వివరిస్తూ భవిత కేంద్రాన్ని ప్రత్యేక అవసరాలు గల పిల్లలు బాగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఎంఈఓ నోట్ బుక్కులను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమ అనంతరం డిస్టిక్ ఐ ఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, భవిత ఉపాధ్యాయులు, పి ఆనంద్, వి.సూర్యకుమారి, స్పెషల్ ఎడ్యుకేటర్ జగదీశ్వరి, ఎమ్మార్సీ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం చేయూత

## - పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా పురోగాభివృద్ధి సాధిం చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. శనివారం పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలకు పలు రకాల చెక్కులు లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారులి పంపిణీ చేశారు. ముందుగా ఆయనకు జాతీయ రహదారి నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు తమ ఆనందాన్ని తెలియజేస్తూ పూల వర్షం కురిపించారు. తారత మ్యాలు మరిచి రహదారిపై డ్వాక్రా సంఘాల మహిళలు చిందులు వేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ... పూతలపట్టు మండలంలో 94 సంఘాలకు రూ. 15 కోట్ల 70 లక్షలు, అదేవిధంగా 390 మంది మహిళలకు శ్రీనిధి ద్వారా రూ.4.60 లక్షలకు సంబంధించి చెక్కులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. నేడు ప్రతి మహిళ తమ కుటుంబ అభివృద్ధితో పాటు ఆర్థికంగా పునరాభివృద్ధి చెందడానికి డ్వాక్రా సంఘాలే ముఖ్య కారణమన్నారు. మహిళలు ఆర్థికం ఎదుగు దలకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని, ఇటీవలే పూతలపట్టు, బంగారుపాళ్యం, మండలాల్లోని కొన్ని సంఘాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడాన్ని గుర్తు చేశారు. ఇదే తరహాలో ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని ప్రతి మహిళ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎం హరికృష్ణ రెడ్డి, శ్రీనిధి జిల్లా మేనేజర్ ప్రకాష్, టిడిపి మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, చిత్తూరు పార్లమెంటు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, ఎంపీపీ కుమారి జడ్పిటిసి దేవిక, ఏపీ ఎం సింగన్న, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**యాదమరి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం యాదమరి లోని పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్ ప్లస్ నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రధానోపాధ్యాయులు గిరిరాజా మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి రేవతి ప్రారంబించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న విధంగానే నేటి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం చే మధ్యాహ్న భోజన పథకం అమలు పరచడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి యదమరి మండల విద్యాశాఖ అధికారులు శ్రీమతి రుక్మిణి మరియు ప్రసాద్ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలోనే మధ్యాహ్నం భోజనం చేయాలని, ఆహారాన్ని వ్యర్థం చేయకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరి రాజారావు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి

## - ఎమ్మెల్యే మురళీమోహన్

**యాదమరి మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పూతలపట్టు నియోజకవర్గం స్థాయి ఎస్సీ, ఎస్టీల గ్రామస్థాయి నాయకులు, ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికీ చాలా ఎస్సీ ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు , ఇంటి స్థలాలు ,తాగునీరు, డ్రైనేజీ, రోడ్లులేని గ్రామాల్లో ప్రత్యేక నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో దీర్ఘకాలింగ నెలకొన్న సమస్యలను జిల్లాస్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఎస్సీ కాలనీలో 10.16 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని ఐదు మండలాల్లో గోకులం షెడ్లు మంజూరులో 40 శాతానికి పైగా ఎస్సీ ఎస్టీలకు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని , వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దళిత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామాల్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేసేందుకు ఎల్లప్పుడూ నేను ముందుంటానని తెలిపారు . ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ నాయుడు, దొరబాబు చౌదరి, గిరిధర్ నాయుడు, యాది మరి దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిరబీ పూతలపట్టు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు





# విద్యార్థులకు ఆర్థిక సాయం

**యాదమరి మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీ లలో పాల్గొనే విద్యార్థులకు ఉన్నత పాఠశాల యాదమరి 1990 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆర్ముగం ,రమేష్ , రాజశేఖర్ , వారిబృందము , జాతీయఫెన్సింగ్ పోటీలు ఉత్తరాఖండ్ లోని రుద్రపూరు డిల్లి పబ్లిక్ స్కూలీ లో ఈనెల 8నుండి 11వరకు జరుగు పోటీలకుఎంపికైన జీవిత, మోనిష, దరణిలకు రవాణ ఖర్చులకు రూ.8000 బహుకరిం చారు. కె రవీంద్ర మొదిలియార్ భోజన వసతులు ఖర్చులకుగాను రూ.5000 సహాయంచేశారు. ఆర్థికంగా సహాయంచేసినవారికి పాఠశాల హెచ్ఎం గిరిరాజ ,పిడిలు రవి, హరిక్రిష్ణ అభినందనలు ధన్యవాదములు తెలిపారు.